సంపుటం 13 సంచిక 108

రిజిస్టరు నెం. H 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

హైదరాబాదు 19—7—1960 మంగళవారము

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఎ.

4 పేజీలు 7 నయా పైసలు

మీరింకా చదవలేదా! నూతనంగా వెలువడింది!!

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్యగారు ఆవిష్కరించిన

నవసమాజ్ తెలుగు వార పత్రిక

ఎడిటర్: ఏ. వీరాస్వామి రాజా.

జంట నగరాలలో అన్ని ప్రాంతాలలోనూ దొరుకును.

వివరములకు: మేనేజర్, నవసమాజ్, ఫరీద్ మేన్షన్, రెడ్‌హిల్స్, హైద్రాబాద్-4.

101178

రష్యా సహాయాన్ని కోరగలనని లుముంబా

లియోపోల్డ్‌విల్లె, జులై 18; కాంగోనుండి రేపు మంగళవారము లోగా బెల్జియన్ దళాలు ఉపసంహరించుకోబడేటట్లు ఐక్యరాజ్య సమితి సేనలు చేయకుంటే తాను సోవియట్ యూనియన్ సహాయాన్ని అడుగుతానని కాంగో ప్రధాని లుముంబా సమితి అసిస్టెంట్ సెక్రటరీ జనరల్ రాల్ఫ్ బంచ్‌కి ఒక లేఖవ్రాస్తూ పేర్కొన్నారు. కాంగోలో 20 కీలక కేంద్రాలలో బెల్జియన్ దళాలున్నవి. లియోపోల్డ్‌విల్లిలోనూ, కటంగా రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలలోనూ కూడా అవి ఉన్నవి. బెల్జియన్ ప్రతినిధ్యాన్ని హెచ్చించడానికి యింకా సైన్యాన్ని కోరికీకరించాలని సంకల్పించబడింది.



హైద్రాబాదు మేథడిస్టు బాలుర ఉన్నత పాఠశాలలో జులై 15 న రాష్ట్రగవర్నర్ శ్రీ భీంసేన్ సచార్ భారత మాంటిస్సోరీ శిక్షణకోర్సుకు ప్రారంభోత్సవం చేస్తున్నప్పటి ఫొటో.

ఇకదేశంలో అల్పసంఖ్యాకులు గౌరవంగా బ్రతకలేక పోవచ్చు

ప్రపంచం నిర్జీవమయ్యేందుకు 4 వేల అణుబాంబులు చాలు!

అమెరికా సైంటిస్ట్ డా॥ పాలింగ్ వివరణ

లండన్, జులై 18

నిరాయుధీకరణను కోరుతున్న ప్రఖ్యాత అమెరికా శాస్త్రజ్ఞుడు డా॥ లినస్ పాలింగ్ గతరాత్రి ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ యీవరకే ప్రేల్చబడిన అణుబాంబుల ప్రభావం వల్ల ఒకటిన్నర మిలియన్లనుండి 8 మిలియన్ల వరకు పుట్టబోయే పిల్లలు ఏవో లోపాలతోనే పుడతారని చెప్పారు.

ఆయన బ్రిటిష్ శాంతిసంఘం సమావేశంలో మాట్లాడుతూ గత రాత్రి భూమికి 2 మైళ్ళ ఎత్తులోపల 20 మెగాటన్ ప్రభావంగల అణుబాంబు ప్రేల్చబడితే 7 వేల చదరపు మైళ్ల ప్రదేశం అమరజంతో నిండిపోతుందన్నాడు. అంతేకాదు ఆ 7 వేల చదరపు మైళ్ళ భాగంలో నివసించే ప్రతివారూ చనిపోతారట.

ఇలాంటి 800 బాంబులతో మొత్తం అమెరికా లేదా రష్యాలోని ప్రతి జీవినీ చంపివేయ వచ్చునని కూడా డా॥ పాలింగ్ అన్నాడు. అలాగే 4వేల అణుబాంబులు వాడితే ప్రపంచమే నిర్జీవం కాగలదని ఆయన ప్రతిపాదించాడు.

ఇప్పుడు అమెరికాకు రష్యాకు యీ అవసరానికి మించిన సంఖ్యలోనే అణుబాంబులున్నాయనీ చిన్న తరహా అణ్వస్త్రాల ప్రయోగానికి ఒప్పందం కుదుర్చుకోవాలనడంలో అర్థంలేదనీడా॥ పాలింగ్ విమర్శించాడు.

ఈ పరిస్థితుల్లో యుద్ధాన్నే నిషేధించాలనీ అలా జరుగుతుందనే ఆశిస్తున్నాననీ డా॥ పాలింగ్ చెప్పాడు.

డా॥ పాలింగ్‌కు 1954 లో కెమిస్ట్రిలో నోబెల్ బహుమతి లభించింది

జపాన్ నూతన ప్రధాని

టోకియో, జులై 18

కిషిస్థానే జపాన్ నూతన ప్రధానిగా హాయాటో ఇకెడాను జపాన్ దిగువ సభ ఎన్నుకున్నది. ఈతని వయస్సు 61 సంవత్సరాలు.

పనిలో చేరని వంద మంది రైల్వే కార్మికుల అరెస్టు

పాట్నా, జులై 18

కేంద్ర సిబ్బంది సమ్మె విరమించబడినప్పటికీ నిన్న ఉదయం ధనబాద్ జిల్లా భోజుడీ అనుచోట ఆగ్నేయ రైల్వేకు చెందిన లోకోషెడ్ వర్కర్లు వందమంది పనిలోకి చేరనందున అరెస్టు చేయబడ్డారు. వీరు అరెస్టయిన తరువాత మిగిలిన వర్కర్లు పనుల్లోకి చేరారు.

సంఘంనుండి రైల్వే స్కూలు హెడ్మాస్టర్ రాజీనామా

డోర్నకల్, జులై 18

డోర్నకల్ రైల్వేస్కూలు హెడ్మాస్టర్ శ్రీ ఎస్. రంగారావు జాతీయ రైల్వే మజ్దూర్ సంఘ డోర్నకల్ శాఖ కార్యదర్శిపదవికి రెండు రోజుల క్రితం రాజీనామా యిచ్చారు. సమ్మె పట్ల ఆయన అభిప్రాయభేదం కలిగి రాజీనామా చేశారు. (మా. వి.)

గోల్కొండ నియోజక వర్గం ఎన్నిక

రెండు స్థానాలకు 8 మంది అభ్యర్థులు

హైదరాబాదు, జులై 18

గోలకొండ ద్విసభ్య నియోజక వర్గంనుండి కాంగ్రెసుకు 8 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు.

కాంగ్రెసుఅభ్యర్థి శ్రీ జి.బాలయ్య మరణంవల్ల ఎన్నికలు ప్రస్తుతానికి వాయిదా వేయబడింది.

నామినేషన్ పత్రాల పరిశీలన చేసేసందర్భంలో రిటర్నింగు ఆఫీసరు శ్రీమతి జె. ఈశ్వరిబాయి దాఖలు చేసిన నామినేషన్ చెల్లదని నిరాకరించారు. కారణం ఏమనగా యీమె సికిందరాబాదు నివాసినిఅనీ హైదరాబాదు మునిసిపల్ లిమిట్సులో పోటీ చేయటానికి వీలులేదని చెప్పబడింది.

పోటీచేసిన 8 మంది అభ్యర్థుల జాబితా యీక్రింద ఉదాహరించబడినది. శ్రీ ఇబ్రహింఖలీల్ (కాం-జ) శ్రీ సి. హెచ్. శివయ్య (కాం-రిజ) శ్రీ పంసుద్దీన్ (స్వ. జ) శ్రీ శంకరయ్య (స్వ. రిజ) శ్రీ అబ్దుల్ హమీద్ ఖాన్ (సి. ఆర్. సి-జ) శ్రీ ఘనిబేగ్ (స్వ. జన) శ్రీ ఎ.రంగయ్య (స్వ. జన) శ్రీ ప్రేమకుమార్ (స్వ. రిజ) నామినేషన్ల ఉపసంహరణకు గడువు తేదీ జులై 22.

ఆగస్టు 12 వ తేదీన పోలింగ్ జరుగుతుంది.

కార్యనిర్వాహక శాఖనుంచి న్యాయశాఖను విడదీసే కృషి

95 గురు రైల్వే ఉద్యోగుల సస్పెన్షన్

అరెస్టయినవారిలో 90 మంది విడుదల

హైద్రాబాద్, జులై 18

సాధారణ సమ్మెలో పాల్గొన్న కారణంగా నేడు సికింద్రాబాదు డివిజినల్ సూపరింటెండెంటుఆఫీసుకుచెందిన తొంభై అయిదుమందిని సస్పెన్షన్‌లో ఉంచటం జరిగింది.

ఇంకా లోకో, రనింగ్ షెడ్, వర్క్షాపులలో పనిచేసే సిబ్బందినికూడా సస్పెన్షన్‌లో ఉంచినట్టురూఢిగా తెలుస్తున్నది.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా నిర్బంధంలోకి తీసుకోబడిన తొంభయిమంది ఉద్యోగులను నేడు విడుదల చేశారు. ఇందులో కొంతమంది నిద్రపోతూవుండగా నిర్బంధించబడినవారుకూడావున్నారు

మాంట్‌ఫోర్డు బ్లాకుకు రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం

హైద్రాబాద్, జులై 18

ఉపరాష్ట్రపతి డా॥ ఎస్. రాధాకృష్ణన్ జులై 25 వ తేదీ ఉదయం 9-30 నిమిషములకు గన్ ఫౌండ్రీలో కొత్తగా నిర్మించబడిన "మాంట్‌ఫోర్డు" బ్లాక్ ఎక్స్టెన్షనుకు ప్రారంభోత్సవం జరుపుతారు. ఆల్ సెయింట్సు సంస్థవారు వీరిని ఆహ్వానించారు.

ఆరు రాష్ట్రాలలో పూర్తి అయినది

న్యూఢిల్లీ, జులై 18

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ, మద్రాసు, మైసూరు, మహారాష్ట్ర రాష్ట్రాలలో న్యాయశాఖను కార్యనిర్వాహక శాఖనుంచి పూర్తిగా వేరుచేసినట్లు గత సంవత్సరము ఆఖరు వరకూ చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతో ఏర్పాట్లు కొంత వరకూ చేశారు. బీహారు రాష్ట్రములోని 17 జిల్లాలలోకి 12 జిల్లాలలో ఆ పథకము అమలులోకి తెచ్చారు. మిగిలిన 5 రాష్ట్రాలకూ దానిని విస్తరింపచేసే విషయము రాష్ట్రప్రభుత్వ ఆలోచనలో వున్నది. మధ్యభారత్, భోపాల్ ప్రాంతాలలోనూ, మహాకోసల ప్రాంతములో కొంతవరకూనూ ఆ పథకాన్ని చట్టముతో నిమిత్తము లేకుండానే అమలు జరిపారు. మహాకోసల ప్రాంతములో యావత్తూ ఆపథకాన్ని ప్రవేశపెట్టడానికి రాష్ట్రప్రభుత్వము నిర్ణయించారు. ఉత్తరప్రదేశ్‌లోని 61 జిల్లాలలోకి 34 జిల్లాలలో ఆ పథకము అమలులో వుంది. పశ్చిమ బెంగాలులోని అన్ని జిల్లాలలోనూ ఆపథకము క్రిందటి సంవత్సరమునుంచీ అమలులో వున్నది దానికి చట్టరీత్యా అధికారం కల్పించడానికి ఒక బిల్లు త్వరలోనే రూపొందించబడుతుంది. ఆపథకాన్ని గురించిన యావత్తు సమస్యనూ పరిశీలించడానికి అస్సాం ప్రభుత్వము ఒక సంఘాన్ని నెలకొల్పారు. కటక్, పూరి, బాలసూర్ జిల్లాలలో ఆ పథకాన్ని ప్రయోగాత్మకచర్యగా అమలు జరపడానికి ఒరిస్సా ప్రభుత్వము నిర్ణయించారు. ప్రత్యేక సంఘం రూపొందించిన పథకాన్ని రాజస్థాన్ ప్రభుత్వము పరిశీలిస్తూన్నది. న్యాయశాఖను కార్యనిర్వాహక శాఖనుంచి వేరుచేయడమే ప్రభుత్వ విధానమని క్రిందటి నెలలో శ్రీనగర్‌లో జరిగిన రాష్ట్ర న్యాయశాఖామంత్రుల సమావేశములో ఉద్ఘాటించారు.

ఆర్థికావకాశాలనుబట్టి రాష్ట్ర తృతీయ ప్రణాళిక

అందుకు వీలుగా 350 కోట్లనుండి 482 కోట్లవరకు అంచనాల తయ్యారీ

హైద్రాబాదు, జులై 18

ప్లానింగ్ కమీషన్‌కు ప్రతిపాదింపవలసిన తృతీయ ప్రణాళిక అంచనాలను గురించి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం నేడు సమావేశమైనప్పుడు చర్చించి నిర్ణయాలు గైకొన్నది.

ప్రత్యామ్నాయ ప్రణాళిక అంచనాలుకూడా తయారు చేయబడ్డాయట.

తృతీయ ప్రణాళిక రాష్ట్ర అంచనాలు 350 కోట్లనుండి 482 కోట్ల వరకు రకరకాల ప్రణాళికల ప్రత్యామ్నాయ అంచనాలతో మంత్రివర్గం సిద్ధం చేసిందనీ ఆర్థిక సంపత్తి దృష్ట్యా ఏది వీలైతే ఆ అంచనాను ప్రణాళికా సంఘం ఆమోదించవచ్చునన్నే భావంతో ఇలా జరుపబడిందనీ ఒక ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

తెలంగాణమునకు సర్వతోముఖ సేవచేసిన రంగారెడ్డి

వజ్రోత్సవ సభలో ప్రశంసాభినందనలు

హైద్రాబాదు, జులై 18

నిన్న పదునెనిమిది స్థానిక సంస్థల పక్షమున సరోజినీదేవిహాలులో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి వజ్రోత్సవము మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిఅధ్యక్షతన జరిగెను.

సన్మానపత్ర సమర్పణ తర్వాత శ్రీ మాడపాటి హన్మంతరావు తన ఉపన్యాసములో 45 సంవత్సరముల పరిచయమును వారి రాజకీయ జీవితమును తెలంగాణాలోని సంస్థలతో వారికిగల సంబంధము విశదీకరించిరి. శ్రీ సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి శ్రీ రంగారెడ్డి గుణగణములు సంస్కృతశ్లోకములలో అభివర్ణించి, రంగారెడ్డి, మాడపాటిగారలు భీష్మ ద్రోణులవంటి వారని నుడివిరి. శ్రీ జె. వి. నర్సింగరావు తన ఉపన్యాసములో శ్రీ రంగారెడ్డి విషయమై తన బోటివారు మాట్లాడుట తండ్రిని కొమారుడు వర్ణించుటవంటిదని వారిప్రతిభ అన్నిరంగముల యందును అద్వితీయమని. తెలంగాణ వాసులకు వారు చేసినసేవ అమూల్యమని వారిజీవితము తమ ఆదర్శ ప్రాయమైనదని నుడివిరి. తర్వాత శ్రీ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ మాలకొండారెడ్డి తమ పద్యరచనలను చదివిరి. శ్రీమతి భారతీ రత్నాకరాంబ శ్రీమతి లలిత, శ్రీ లోకనంది శంకర నారాయణ ప్రభృతులు రంగారెడ్డి గారి సేవాతత్పరతపై ఉపన్యసించిరి. వీరేకాక శ్రీ మీర్ అహ్మదలీఖాన్ బాలాజీరావు తమ హిందీగజల్ చదివి వారి గుణగణములు అభివర్ణించిరి. శ్రీ కొండా వెంకటరంగారెడ్డి తమ కృతజ్ఞతలు తెలుపుతూ తాను చేసిన సేవ తక్కువయేయని అతియ తెలంగాణా వరకు పరిమితమైనదని యు, కాని ఆంధ్రప్రదేశ్ అంతయు తన్ను గౌరవించుట వారిప్రేమ కారణమనియు చెప్పిరి. శ్రీ కల్వకొలను వెంకట రామయ్య వందనములతోను భరతనాట్యము మొదలగు వినోద కార్యక్రమములతోను సభ విజయవంతంగా ముగిసెను నగరములోని ప్రముఖులు ఉద్యోగులు, ఉద్యోగేతరులు మంది సభకు విచ్చేసిరి.

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, జులై 18

ప్రారంభం	31. 03
ముగింపు	31. 18

నానావతి కేసుపై సుప్రీంకోర్టు విచారణ

న్యూఢిల్లీ, జులై 18

సుప్రీంకోర్టుకాన్‌స్టిట్యూషన్ బెంచి నేడు కమాండర్ నానావతి కేసువిచారణను ప్రారంభించినప్పుడు మహారాష్ట్ర అడ్వొకేట్ జనరల్ హెచ్. ఎం. సేర్వాయి మహారాష్ట్ర (అప్పటి బొంబాయి) గవర్నర్ కమాండర్ నానావతికి విధించబడిన యావజ్జీవశిక్షను రద్దుచేసినందున ప్రస్తుతానికి ఆ శిక్ష ఏమీలేదన్నారు. అందువలన సుప్రీంకోర్టు నియమాలప్రకారం ఆ శిక్షకు లొంగిపోవాలనే నియమం యిక్కడ వర్తించదన్నారు.

బొంబాయి వ్యాపారి అహుజాను హత్యచేసిన నేరంలో నానావతికి బొంబాయి హైకోర్టు యావజ్జీవఖైదు శిక్షను విధించడం, దానిని గవర్నర్ సస్పెండ్ చేయడం పాఠకులకువిదితమే.

ఇప్పుడు సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా అపీలుచేసుకోడానికి ప్రత్యేకానుమతి యిచ్చేముందు అసలు గవర్నర్ ఉత్తర్వు చెల్లుతుందా లేదా అనే అంశాన్ని పరిశీలించవలసి ఉంది.

కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా

ఆదిలాబాద్, జులై 18

బిల్డింగువర్కర్సు యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ రాజలింగం, పట్టణ కమిటీ రైల్వే మజ్దూర్ సంఘ ప్రెసిడెంటు శ్రీ బి. మల్లయ్యలు కమ్యూనిస్టుపార్టీకి రాజీనామాయిచ్చారు.

(ఎ ఎన్.ఎస్.)

అస్సాం సంఘటనలపై కేంద్ర న్యాయమంత్రి శ్రీ సేన్ వివరణ

'కాందిశీకులపునరావాసం ముందుజరగాల్సినపని'

రాష్ట్రంలో భద్రతకు నాగరిక వాతావరణాన్ని సృష్టించాలని ప్రధాని శ్రీ నెహ్రూ ఉద్బోధ

షిల్లాంగ్, జులై 18

రాష్ట్రంలో భద్రతకు నాగరిక వాతావరణాన్ని సృష్టించవలసిందిగా ప్రధాని నెహ్రూ నేడు అస్సాంప్రజలకు విజ్ఞప్తి చేశారు. జరిగినదానికి ప్రజల్ని నిందించ రాదన్నారు

గారిజన్ గ్రౌండ్స్‌లో ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ భాషాఅందోళన అనంతరం నిరాశ్రయులైన కాందిశీకుల పునరావాసం నేడు ముందు జరుగవలసిన పని అన్నారు.

రాష్ట్రంలోనూ, వెలుపలాగల యీ కాందిశీకులందరినీ తిరిగి వారి వారి ప్రదేశాలకు రప్పించి కూలగొట్టబడిన ప్రస్తుత గృహాలస్థానే వారికి కొత్త యిండ్లు నిర్మించి యిచ్చి పూర్తి భద్రతకు హామీలివ్వాలి.

తాను సూచించ నవసరం లేదనీ, అస్సాం ప్రభుత్వం యిండ్లు నాశనం చేయబడిన ప్రాంతాలలో కొంత అదనపు వన్నును విధించే విషయాన్ని పరిశీలించవచ్చునని నెహ్రూ అన్నారు.

కొండప్రాంతానికి ప్రత్యేకరాష్ట్రం ఉండాలని కొందరు రాజకీయ నాయకులు చేసిన సూచనను ప్రస్తావించకుండానే అస్సాంను చీలదీయడంవలన పురోగమనం ఉండదని నెహ్రూ అన్నారు.

భాషాందోళనలో విద్యార్థులపాత్ర పంచవర్షప్రణాళికలు, క్రమశిక్షణ, దేశభాషైక్యతల అవసరాన్ని గురించి నెహ్రూ తన 45 నిమిషాల ఇంగ్లీషు ప్రసంగంలో ప్రస్తావించారు.

అస్సాంలో యిటీవల జరిగిన కలతలలో ముఖ్యపాత్రవహించిన విద్యార్థులు వాటి పరిణామాల్ని గుర్తించారో లేదో తెలియకుండా ఉందన్నారు. ఆర్థిక స్థాయిని పెంపొందించడానికే దేశ సర్వశక్తులు కేంద్రీకరించబడుతున్నవనీ అస్సాం సమస్యను యీ దృష్టితోనే చూడాలనీఆయనన్నారు.

ఆయన అస్సాం పర్యటనలో అనేక మందిని కలసి సమస్యను పరిశీలిస్తున్నారు.

అల్ప సంఖ్యాకులు జీవించలేకపోవచ్చు

కేంద్రమంత్రి శ్రీ ఎ. కె. సేన్

కలకత్తా, జులై 18: కేంద్రప్రభుత్వ న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడిక్కడొక ప్రకటనచేస్తూ అస్సాంలోని సంఘటనలు దారుణ పరిణామాలకు దారితీయవచ్చునన్నారు. అది బెంగాల్‌కేగాక దేశమంతటికీ పెద్ద సమస్య కాగలదన్నారు.

మన రాజ్యాంగానికి విరుద్ధంగా మనదేశములో యీ అనైక్యతా చర్యలు కొనసాగుతుంటే చివరకు దేశం నాశనమయి పోగలదన్నారు. అలా కొనసాగితే యిక దేశములో ఎక్కడా అల్పసంఖ్యాకులు గౌరవంగా, భద్రంగా జీవించ లేరన్నారు. ఆ రాష్ట్రంలో జరిగినదానికి అస్సాంలోని అన్ని పార్టీల నాయకులూ బాధ్యత వహించాలి. న్యాయవిరుద్ధ చర్యలకు దిగినవారంతా అస్సాంకూ, దేశానికీ కూడ శత్రువులేనన్నారు.

శ్రీ బి. సి- రాయ్ ఢిల్లీ ప్రయాణం

జులై 28న ఢిల్లీలో జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరయ్యేనిమిత్తం బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ వెళ్ళగలరు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీఅస్సాం సమస్యను, అక్కడి ఆందోళనలో బెంగాల్ ప్రజలకు జరిగిన నష్టాన్ని గురించిచర్చిస్తుంది. డా॥ రాయ్ అధ్యక్షతలో రాష్ట్ర కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశమై అస్సాంకాందిశీకుల పునరావాసానికి రు. 10,000 నిధిని సమకూర్చాలని నిర్ణయించారు.

హోంమంత్రి పంత్ అస్సాం పర్యటన

కేంద్ర హోంమంత్రి పంత్ కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశానికి ముందుగానే, ఆ వెంటనే గానే అస్సాంలోపర్యటించవచ్చునని న్యాయమంత్రి శ్రీ అశోక్ సేన్ విలేఖరులకు చెప్పారు- అయితే ప్రధాని నెహ్రూ పర్యటన చాలముఖ్యమైన దన్నారు.

సమ్మెదార్లపై చర్య గైకొనాలా? లేదా?

నెహ్రూ ఢిల్లీకి తిరిగివచ్చిన తరువాత అంతిమ నిర్ణయం: రాష్ట్ర ప్రభుత్వాలు, ఆయా శాఖాధిపతులకు పరిపూర్ణ స్వేచ్ఛ

న్యూఢిల్లీ, జులై 18

కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె మొన్నరాత్రి విరమించబడిన తరువాత యిప్పటికీ కొందరు ఉద్యోగులు జైళ్ళలో ఉన్నా, కొందరిని సస్పెండ్ చేసినా - మొత్తంమీద మిగిలిన ఉద్యోగులంతా యించుమించు తమతమ డ్యూటీలలో చేరారు, దేశమంతటా విమాన, రైల్వే, తంతి, తపాలా, టెలిఫోన్ సర్వీసులన్నీ సమ్మెకు పూర్వమువలె పనిచేస్తున్నవి.

సమ్మె విరమణకు ప్రధాన కారకుడైన ప్రజాసోషలిస్టు పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోకమెహతా నేడు రైల్వేల మంత్రి శ్రీజగజ్జీవనరాంను కలసి హింసాత్మక చర్యలకు పూనుకొన్న వారిని మినహా సమ్మెదార్లందర్నీ తిరిగి చేర్చుకోవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. మంత్రి సానుభూతిని కనబర్చారని ఆ తరువాత అశోకమెహతా విలేఖర్లకు చెప్పారు.

శ్రీఅశోకమెహతా అంతకుముందు ఐ. ఎన్. టి. యు. సి. నాయకుడు శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌ని కలసి యీ విషయాలు మాట్లాడారు.

కేంద్ర మంత్రివర్గంచే పరిస్థితి పరిశీలన

కేంద్రమంత్రివర్గం నేడు సమావేశమై 2 లక్షలమంది కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఐదురోజుల సమ్మె అనంతర పరిస్థితిని చర్చించినది. ప్రధాని నెహ్రూ అస్సాంపర్యటనను ముగించుకొని జూలై 20 న ఢిల్లీకి తిరిగివచ్చిన తరువాత వివిధ అంశాలపై నిర్ణయాలు గైకొనబడుతాయని తెలుస్తున్నది.

సమ్మెసందర్భంలో అరెస్టయినవారి విషయమై రాష్ట్రప్రభుత్వాలు వారికి తోచినవిధంగా వ్యవహరించవచ్చునని సమ్మెవిరమణ జరగకముందే శనివారం కేంద్రప్రభుత్వం సలహా యిచ్చిందట. అంశే రాష్ట్రం గైకొనే చర్యలకు కేంద్రం అభ్యంతరం చెప్పబోదు. ఉద్యోగులు తిరిగి పనిలోకి రావడానికి అనుమతించడంలో శాఖాధిపతులకు స్వేచ్ఛ ఇవ్వబడింది. అయితే క్రమశిక్షణను ఉల్లంఘించిన వారివిషయములో యిది వర్తించదు.

ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి రావలసినవిషయం ఏమంటే సమ్మెదార్లపై - ముఖ్యంగా అర్డినెన్సుక్రింద అరెస్టయిన 15000 మందిపై ఎట్టి క్రమశిక్షణచర్యను గైకొనాలి అనేది ఆ తరువాత ప్రభుత్వోద్యోగుల సంఘాల్ని గుర్తిస్తూ ఉండాలా లేదా అనేది సమ్మెకుముందు సమ్మె నాయకుల ముందు ఉంచబడిన ఫార్ములాను అమలు జరిపేవిషయమై ప్రభుత్వ నిర్ణయం కూడ తేలవలసిఉంది.

ప్రభుత్వం యీ పరిస్థితిని విజయోత్సవంగా చూడదనీ, ఉద్యోగులపట్ల ప్రతీకారచర్యల్ని గైకొనదనీ ప్రభుత్వం ప్రకటించినది. అయితే సమ్మె పారిశ్రామిక వివాదం కానందున, అది విజయవంతమైతే ప్రభుత్వం పడిపోయేది గనుక యీపరిస్థితిని తీవ్రంగా పరిశీలించాలనే ఆలోచన లేకపోలేదు.

ఆందోళన పరులు, సమ్మె నాయకులపై గట్టిచర్యల్ని తీసుకరావాలనే భావం కూడ ఉంది. అయితే వారిని తొలగించకుండానే వారే తమతప్పును తెలుసుకొనే శిక్షవిధిస్తారు,

ప్రభుత్వామోదంతో సమ్మెనాయకులముందు శ్రీ ఫిరోజ్‌గాంధీ, ఎం.పి ఉంచిన ఫార్ములాయిక పరిశీలించబడ్డదని కొందరంటున్నారు. అయితే ప్రభుత్వము సరసమనుకొన్న వైఖరికి కట్టుబడి ఉంటుందని మరికొందరనుకొంటున్నారు. అట్టి సమ్మెలు యిక ముందు జరగకుండా ప్రభుత్వము జాగ్రత్త వహిస్తుంది. ఉద్యోగులకుప్రతిశాఖకు ఒక సలహా యంత్రాంగము, మొత్తం ప్రభుత్వానికి ఒక యంత్రాంగము నెలకొల్పాలనే ప్రభుత్వ ప్రతిపాదన అమలు జరపబడాలనీ, పరిష్కారము కాని వివాదాలను ఆయంత్రాంగాలు పరిష్కరించాలనీ భావించబడుతున్నది.

నెహ్రూ తిరిగి వచ్చిన తరువాత మంత్రి వర్గము యీ సమస్యలన్నిటిపైనా నిర్ణయాలు గైకొంటుంది.

ఈలోగా ప్రభుత్వోద్యోగులు ఇక ఎన్నడూ సమ్మె చేయకుండా నిషేధించే విషయమై ఎట్టి నిర్ణయమూ గైకొనబడలేదు.

బొంబాయి చర్చలు

బొంబాయి, జూలై 18: బొంబాయిలో కార్మిక నాయకులు శ్రీ ఎస్. ఎం. జోషి పీటర్ అల్వారిస్ ప్రభృతులు సమ్మె విరమణ అనంతర పరిస్థితిని చర్చించారు. శ్రీ అశోకమెహతా తిరిగి వచ్చిన తరువాత వివరాల్ని చర్చించాలని వారు నిర్ణయించారు.

బొంబాయిలో సుమారు 500మంది కార్మికుల్ని తొలగించడమో సస్పెండ్ చేయడమో జరిగిందట.

ఇక తూర్పు పశ్చిమ ప్రాంతాలని పేర్లు

పంజాబ్ సమస్యకు ముఖ్యమంత్రి కైరాన్ పరిష్కార సూచన

చండిగర్, జూలై 18

ద్విభాషా పంజాబు రాష్ట్రంలోని హిందీ, పంజాబీ ప్రాంతాన్ని తూర్పు పశ్చిమ ప్రాంతాలని యికనుండి వ్యవహరించగలమనిపంజాబ్ ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్ నేడిక్కడ సూచించారు.

భాషా సమస్యలోని ఐక్యత ఫార్ములాను ప్రయివేటు పాఠశాలలు అమలు జరుప నవసరం లేదన్నారు. తాను ప్రధానినెహ్రూ హోంమంత్రిపంత్‌తో యీ విషయాలన్నీ ఢిల్లీలో మాట్లాడినట్లు కైరాన్ అన్నారు.

శాస్త్రవిజ్ఞాన గ్రంథాలకు 20 బహుమతులు

పోటీకి పంపే గడువుతేదీ సెప్టెంబరు 30 వరకూ పొడిగింపు

న్యూఢిల్లీ, జులై 18

శాస్త్రవిజ్ఞానం, సాంకేతిక శాస్త్రాలను గురించి యింతకు ముందు ప్రచురణకాని హిందీలోఉన్నతగ్రంథాలబహుమతులపోటీకి గ్రంథాలనుపంపేగడువు తేది 1960 సెప్టెంబరు 30 వ తేదీకి తిరిగి పొడిగించబడిందని కేంద్రవిద్యామంత్రిత్వ శాఖ నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఆప్రకటనలో యింకా యిలా ఉంది:

అట్టి గ్రంథాలకు ఒక్కొక్కదానికి 1500 రూపాయలచొప్పున 20మొత్తం బహుమతులుఇస్తారు-సజీవులయినరచయితల మూల గ్రంథాలకూ, యితర భాషలలోని ప్రామాణిక గ్రంథాల అనువాదాలకూ ఈ బహుమతులు యివ్వబడుతాయి. అయితే కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ రూపొందించిన పారిభాషిక పదజాలాన్ని ఆ గ్రంథాలలో వాడాలి.

ఆ బహుమతులు ఈక్రింది మూడు వర్గాలుగా విభజించ బడుతాయి: 1. పదిహేనేసి వందల రూపాయల చొప్పున ఆరుబహుమతులు ఈ క్రింది విషయాలకుచెందిన ఒక్కొక్కగ్రంథానికి యివ్వబడుతాయి: భౌతికశాస్త్రం గణితశాస్త్రం, రసాయనిక శాస్త్రం, వృక్షశాస్త్రం, జంతు శాస్త్రం, భూగర్భ శాస్త్రం. ఆగ్రంథాలు వైశాస్త్రములు అన్నిగల గ్రంథాలుగాని, యే ఒక్క శాఖకు చెందిన ప్రత్యేక గ్రంథాలు గాని అయిఉండాలి. అయితే వాటిప్రమాణం భారతీయవిశ్వవిద్యాలయాల ప్రమాణానికి తగ్గరాదు.

పదిహేనేసి వందల రూపాయల చొప్పున మరో ఆరు బహుమతులు ఈ క్రింది గ్రంథాలకు ఒక్కొక్కదానికి ఇవ్వబడుతాయి: వ్యవసాయం, వైద్యం వాతావరణ శాస్త్రం, సివిల్ ఇంజనీరింగు, సాంకేతిక విద్యా సంస్థలలోని పట్టభద్రశిక్షణ ప్రమాణాలకు తగ్గి ఉండరాదు.

8 ఆదే విలువగల మరో 8 బహుమతులు ఈక్రింది సాంఘిక విజ్ఞానవిషయాల గ్రంథాలకు ఒక్కొక్కటి చొప్పున యివ్వబడుతాయి: రాజకీయ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం, సాంఘిక శాస్త్రం, మానవజాతి శాస్త్రం, అంతర్జాతీయ శాస్త్రం, మనస్తత్వశాస్త్రం.

అల్ప సంఖ్యాకులు జీవించలేకపోవచ్చు

కేంద్రమంత్రి శ్రీ ఎ. కె. సేన్

కలకత్తా, జులై 18: కేంద్రప్రభుత్వ న్యాయశాఖామంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడిక్కడొక ప్రకటనచేస్తూ అస్సాంలోని సంఘటనలు దారుణ పరిణామాలకు దారితీయవచ్చునన్నారు. అది బెంగాల్‌కేగాక దేశమంతటికీ పెద్ద సమస్య కాగలదన్నారు.

మన రాజ్యాంగానికి విరుద్ధంగా మనదేశములో యీ అనైక్యతా చర్యలు కొనసాగుతుంటే చివరకు దేశం నాశనమయి పోగలదన్నారు. అలా కొనసాగితే యిక దేశములో ఎక్కడా అల్పసంఖ్యాకులు గౌరవంగా, భద్రంగా జీవించ లేరన్నారు. ఆ రాష్ట్రంలో జరిగినదానికి అస్సాంలోని అన్ని పార్టీల నాయకులూ బాధ్యత వహించాలి. న్యాయవిరుద్ధ చర్యలకు దిగినవారంతా అస్సాంకూ, దేశానికీ కూడ శత్రువులేనన్నారు.

శ్రీ బి. సి- రాయ్ ఢిల్లీ ప్రయాణం

జూలై 28న ఢిల్లీలో జరిగే కాంగ్రెసు కార్యవర్గ సమావేశానికి హాజరయ్యేనిమిత్తం బెంగాల్ ముఖ్యమంత్రి డా॥ బి. సి. రాయ్ వెళ్ళగలరు.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీఅస్సాం సమస్యను, అక్కడి ఆందోళనలో బెంగాల్ ప్రజలకు జరిగిన నష్టాన్ని

కోహిర్‌లో "శాంతి" స్థాపన

"సర్వోదయ" ప్రచారం

మెదక్, జులై 18

ఈమధ్య కోహిర్ గ్రామం, లాలాకుంటపేటలో శ్రీ ఎల్. బసవన్నప్ప గారు (మండలి కాంగ్రెస్ కార్యదర్శి) వారి అధ్యక్షతను బహిరంగసభ ఏర్పాటు జేయబడినది.

సభలో శ్రీ ఎం. సూర్యారావు (మెదక్ జిల్లా సర్వోదయ కార్యకర్త) మాట్లాడుతూ "మహాత్మాగాంధి" ఎన్నో కష్టాలు అనుభవించి మనకు స్వాతంత్ర్యమునుసంపాదించి పెట్టివెళ్లియున్నారు. అట్టి స్వరాజ్యమును, సరిగ్రహిస్తితో పరిరక్షించుకోవలసిన బాధ్యత, మన అందరిమీదను పడియున్నది.

గాన గాంధీజీ మనకు ప్రబోధించిన అహింసా భావములను దృష్టిలోపెట్టుకొని గ్రామ అభ్యుదయముకు, ప్రతి ఒక్కరు కృషి చేయవలయును. అందుకు ముఖ్యముగా మనలోయున్న చెడ్డప్రవర్తనను విడిచి ప్రతి గ్రామంలోను బీదప్రజలకేమగ కోరు దృక్పథముతో యువకులైన ప్రతికర్త కర్త ముందుకువచ్చి పనిచేసినప్పుడే గ్రామ రాజ్యస్థాపనకు పురోగమించగలము. అప్పుడే ప్రతి గ్రామంలోను "శాంతి" ఏర్పడగలదు.

ఇప్పుడు దేశంలో ప్రజల ప్రతి ఒక్కరు క్షేమముకు భూదాన కార్యక్రమమును తీసుకొని శ్రీ వినోబాజీ పాదయాత్ర ద్వారా రాష్ట్రాలు, గ్రామ, గ్రామాలు తిరుగుతూ నలుబది రెండు లక్షల ఎకరములు భూమి దానము సంపాదించి బీదప్రజలకు పంపకంచేయిస్తూయున్నారు మరియు వారు యీ మధ్య మధ్యప్రదేశ్ రాష్ట్రం పదయాత్రచేస్తూ ప్రేమ, సత్యం, సందేశములు అందించి ఆత్మ శక్తిద్వారా ప్రజలకు ప్రబోధించగా అక్కడ లూటీలు చేయుగజదొంగలు సుమారు యిరువైమందివరకు వారిని శరణాగతిపొంది ఆయుధములు వప్పజెప్పుట జరిగినది. అట్టి సంఘటన దేశములో యున్నవారికేగాక ప్రపంచములో యున్నవారికేచాలఆశ్చర్యము కలిగినది.

అందుకు "సత్యము"తో ప్రతి ఒక్కరు కృషిచేసి "సాధ్యముకాని"ది ఏమియు యుండదు. గాన ప్రతిగ్రామములోయున్న ప్రజలు ఒకే కుటుంబముగా కలసి సంచరించి అవినాభావములతో యుండవలయును అని చెప్పియున్నారు.

తరువాత శ్రీ సిద్దప్పగారి వందన సమర్పణతో సభముగిసినది. సభకు చాలమంది ప్రజలు విచ్చేసిరి. సభలో మరియు తెలంగాణాలోకూడ "మద్యపాన నిషేధం" వెంటనే చేయవలయునని ప్రభుత్వమును కోరుతూ ఏకగ్రీవముగా తీర్మానించుట అయినది.

కోహిర్ గ్రామంలో శ్రీ కె. సిద్దప్ప గారి ఇంటిలో యువకులు, ఉత్సాహవంతులు, కార్యకర్తల సమావేశము సా॥ గం॥ 7 లకు శ్రీ ఎం. సూర్యారావు (జిల్లా కార్యకర్త) వారి సమక్షమున ఏర్పాటు జేయుట అయినది.

అట్టిసమావేశములో శాంతి, సర్వోదయ భావములుగల "నిర్మాణకార్యక్రమము"లు శ్రీ ఎం. సూర్యారావు గారు విపులీకరించి చెప్పియున్నారు.

అందుకై "సాధన గ్రామ సేవా సమితి" అనే పేరుతో సమితి స్థాపించుట జరిగినది: (1) శ్రీ ఈరమల్లు బుచ్చిరెడ్డి (ప్రెసిడెంటు), (2) శ్రీ కె. సిద్దప్ప వైస్ (ప్రెసిడెంటు), (3) శ్రీ చావిడి గోపాల్ రెడ్డి, (4) శ్రీ పి. వీరప్ప (సహాయకార్యదర్శి), (5) శ్రీ ఆర్. నారాయణ (ట్రెజరరీ), (6) శ్రీ మనోహర్ జీ, (7) శ్రీ ఎల్. పాపయ్య, (8) శ్రీ సామ్యేల్, (9) శ్రీ కె. సమ్మప్ప, (10) శ్రీ ఎల్. బాగప్ప, (11) శ్రీ మహావీర్ జీ, (12) శ్రీ శంకర్ లాల్ జీ, (13) శ్రీ వై. పాపయ్య, (14) శ్రీ మొగలప్ప గార్లు ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు.

గూడూరులోని మైనింగ్ సంస్థ

ఖర్చు కేంద్రమే భరిస్తున్నది

హైదరాబాద్, జులై 18

ఆంధ్ర, తెలంగాణా ప్రాంత మత, ధర్మాదాయ సంస్థల చట్టాల ఏకీకరణ బిల్లు ముసాయిదా ప్రభుత్వం పరిశీలనలో వున్నదని, అయినంత త్వరలో అది అసెంబ్లీలో ప్రవేశపెట్టబడునని నిన్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సహకార మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి సమాధానమిచ్చారు.

గూడూరు, (నెల్లూరు జిల్లా)లో గల మైనింగ్ సంస్థ నిర్వహణ భారాన్ని యీవత్తు కేంద్ర ప్రభుత్వమే వహిస్తున్నదని శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నకు సమాధాన మిస్తూ విద్యామంత్రి తెలిపారు. మొదట్లో రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ఖర్చును కేంద్రము చెల్లించింది. 1959-60 లో యీ మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ నిమిత్తం రు. 213568లు ఖర్చయినట్లు కూడా ఆయన చెప్పారు.

శార్వరి సం॥ ఆషాఢ బ॥ ఏకాదశి
వ 2-34 రోహిణి పూర్తి
రా వ 9-40 మొ: 11-27 వరకు
పుష్యమి కార్తె.
(శాలివాహన శకము: 28-4-1882)
1960 జూలై 19 మంగళవారము

పరుసఁద నము మె యి
సరిగొనఁ,బొరఁదగ దది
పొదుఁగు గో యు
గొప్పగువిను పాల్గుర
యించుకొనఁ దలంచిన,
నరయ వలదె గోవుఁ
బ్రజయునట్టిద యధిపా.

-భారతము (శాంతి)

గోలకొండపత్రిక
ఫోన్. నెం. 3280
1960 జూలై 19
మంగళవారము

అమెరికా అధ్యక్ష పదవి యెన్నిక

అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షపదవికి నవంబరునెలలో యెన్నిక జరుగగలదు. అనగా ఈ యెన్నిక జరుగుటకు మరొక మూడు నాలుగునెలల వ్యవధి మాత్రమే మిగిలియున్నదన్న మాట. ప్రపంచ రాజకీయ రంగములో అమెరికా సంయుక్త రాష్ట్రాలకుగల స్థానము మిక్కిలి ముఖ్యమైనది. అందుచేత అన్ని దేశాలు యీ యెన్నిక ఫలితమును శ్రద్ధతో గమనించగలవని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఈనాలుగు నెలలు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో యెన్నికల నెలలని చెప్పవచ్చును. ఎన్నిక కోలాహలము ప్రారంభమై, సంరంభము కొనసాగుచున్నది. ఉభయ పక్షాలు తమతమ బలాలను సమీకరించుకొనుచు విజయ సాధనకై కృషి జేయుచున్నవి.

అమెరికాలో మనకు కనుపించుచున్న ముఖ్య రాజకీయ పక్షాలు రెండు. రిపబ్లికన్ పక్షము మరియు డెమోక్రాటిక్ పక్షము అనునవి యీ రెండు రాజకీయ పక్షాలు. కొంతకాలము నుండి అమెరికా సంయుక్త రాష్ట్రాలసరిపాలన రిపబ్లికన్ పార్టీ అధీనమైయున్నది. డెమోక్రాటిక్ పక్షముతో పోల్చినప్పుడు రిపబ్లికన్ పక్షమును మితవాద పక్షమని చెప్పవచ్చును. ప్రస్తుతము అమెరికా అధ్యక్షులుగానున్న మిస్టర్ ఐసెన్‌హోవర్ రిపబ్లికన్ పక్ష ప్రతినిధులుగా యెన్నుకొనబడియున్నారు. మిస్టర్ ఐసెన్‌హోవర్ సుమారు యెనిమిది సంవత్సరాలనుండి అమెరికాఅధ్యక్షులుగా పనిజేయుచున్నారు. డెమోక్రాటిక్ పక్షము గడచిన రెండు మూడు యెన్నికలలో పోటీచేసి ఓడిపోయి యుండెను. ఈసారి యీపక్షము అధ్యక్షపదవిని సంపాదించుటకు తీవ్రకృషి గావించుచున్నది. పూర్వపు యెన్నికలందు అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మేధావులని కీర్తిగాంచిన మహాశయులు కొందరు డెమోక్రాటిక్ పార్టీపక్షాన ఎన్నికలలోపాల్గొని ఓడిపోయియుండిరి. మిస్టర్ స్టీవెన్సన్ వంటివ్యక్తి యింతకు ముందు జరిగిన యెన్నికలలో పోటీచేసి ఓడిపోవుట జరిగినది. అందుచేత యీసారి డెమోక్రాటిక్ పక్షము తనశక్తి నంతయును కేంద్రీకరించి యెన్నికలలో విజయముసంపాదించుటకు కృషి చేయగలదని ఆపక్షము యొక్క నాయకులు గావించుచున్న ప్రసంగాలు వెల్లడిజేయుచున్నవి.

ఉభయపక్షాలు, యీపదవికి తమ అభ్యర్థులను కొన్ని నెలలకు ముందుగానే నిర్ణయించుకొనుట చాల కాలమునుండి పాటింపబడుచున్న సాంప్రదాయము. ఇప్పటివరకు మూడు పర్యాయములు అధ్యక్షుపదవిని అలంకరించిన మిస్టర్ ఐసెన్‌హోవర్ తిరిగి యీపదవికిఅభ్యర్థిగా నిలుచు అవకాశములేదు. ఈసారి రిపబ్లికన్‌పక్షాల ప్రతినిధిగా ప్రస్తుత ఉపాధ్యక్షులైన మిస్టర్ నిక్సన్‌ను నిలబెట్టగలదని తెలియుచున్నది. మిస్టర్ నిక్సన్ అభ్యర్థిత్వమును స్వయముగా మిస్టర్ ఐసెన్‌హోవర్ బలపరచుచున్నట్లు తెలియుచున్నది. రిపబ్లిక్ పక్షముయొక్క అభ్యర్థిగా నుండవలెనని కాంక్షించిసమిస్టర్ రాక్‌ఫెల్లర్ తమ అభ్యర్థిత్వమును ఉపసంహరించుకొనినారు అందుచేత మిస్టర్ నిక్సన్ అభ్యర్థిత్వము యించు మించుగా నిర్ణయమైనదని భావించుటకు అవకాశము కలుగుచున్నది. ఈ పర్యాయము డెమోక్రాటిక్ పక్షముయొక్క అభ్యర్థిగా మిస్టర్ కెన్నడీని నిర్ణయించుట జరిగినది. మిస్టర్ కెన్నడీ శక్తి సామర్థ్యాలుకలిగిన యువనాయకుడు. అధ్యక్షపదవి అభ్యర్థిత్వమునకు డెమోక్రాటిక్ పార్టీలో తనతో పోటీపడిన మిస్టర్ జాన్సన్‌ను తనతోపాటు అధ్యక్షుడుగా పనిజేయవలెనని మిస్టర్ కెన్నడీ నిశ్చయించుకొని ఆపదవికి ఆయనను తన పార్టీచేత అభ్యర్థిగా నిర్ణయింపజేసినారు. ఇందులో మిస్టర్ కెన్నడీ దూరదృష్టి చక్కగా వెల్లడియగుచున్నది. ఈవిధముగా యీసారి యెన్నికలో రిపబ్లికన్‌పార్టీపక్షానమిస్టర్ నిక్సన్‌తో డెమోక్రాటిక్ పార్టీ పక్షాన మిస్టర్ కెన్నడీ అధ్యక్ష పదవికి పోటీచేయగలరు.

మిస్టర్ కెన్నడీ తన యెన్నికల ప్రచారమును తత్క్షణమే ప్రారంభించినారు. ఇటీవల రష్యాలో మిస్టర్ ఐసెన్‌హోవరుకు కలిగిన భేదాభిప్రాయాలను మరియు సంఘర్షణను మిస్టర్ కెన్నడీ తన ఉపన్యాసాలలో ప్రస్తావించుట గమనించదగిన విశేషము. జపాన్‌లో జరిగిన సంఘటనలుకూడ మిస్టర్ ఐసెన్‌హోవర్ వ్యక్తిత్వమునకుకొంత హానిని కలిగించినవి. మిస్టర్ ఐసెన్‌హోవర్ పరిపాలనా విధానాలను రూపొందించుటలో మిస్టర్ నిక్సన్ ప్రముఖపాత్ర వహించినారు. అందుచేత యీయెన్నికలో మిస్టర్ నిక్సన్‌ను గడచిన తొమ్మిది సంవత్సరాల విధానాలకు బాధ్యునిజేయుటకు డెమోక్రాటిక్ పార్టీనాయకులు ప్రయత్నించగలరు. ఈవిధముగా యీసారి అధ్యక్ష పదవి యెన్నిక ప్రపంచంలోని దేశాలనన్నింటిని ఆకర్షించుచున్నది. ఈయెన్నిక ఫలితము యెట్లుండగలదో, యెన్నిక తరువాత అమెరికా విధానాలు యేవిధముగా పరిణమించగలవో చూడవలసియున్నది.

కాంగోకు ఆయుధ సామగ్రి రవాణా

బ్రస్సెల్, జులై 18

మూడు వందల టన్నుల ఆయుధాలు మందుగుండు సామగ్రితో ఒక పోలిష్ నౌక మటాడి రేవుకు బయలుదేరినదని కాంగో రేడియో ప్రకటించినది. సంయుక్త రాజ్యసమితి సాంకేతిక సహాయపరిధిలోనే ఈఆయుధసామగ్రి సరఫరా అవుతున్నదట.

కొత్తగూడెం ఎరువుల ఫ్యాక్టరీ

ఏటా 80వేల టన్నుల నత్రజని ఎరువుల ఉత్పత్తికి అవకాశం

హైద్రాబాద్, జులై 18

నిన్న శాసనసభ సమావేశమైనప్పుడు ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి ఎం. ఎల్. ఏలు, ఎం. ఎల్. సిలకొరకై ఒక్కొక్క క్వార్టర్‌కు రు. 12235 ఖర్చుతో హిల్‌ఫోర్టు ప్రాంతమందు 52 ఫామిలీ క్వార్టర్లు, ఒక్కొకటి రు. 10 వేల ఖర్చుతో 64 హాస్టల్ క్వార్టర్లు కట్టబడ్డాయని చెప్పారు.

రెండు ఆల్విన్ స్టీల్ టాబ్యులర్ పడకలు, రోమతెర స్తంభాలు, 4 స్టీల్ ఫోల్డింగ్ కుర్చీలు, రెండేసి డ్రాయర్లుగల రెండు స్టీలు టేబుల్స్ ప్రతి ఫామిలీ క్వార్టర్‌లోనూ ఉంచబడ్డాయి; హాస్టల్ టైపు క్వార్టర్‌లో వీటితో సగం ఫర్నిచర్ ఉంచబడింది. ఫామిలీ క్వార్టర్‌కు నెలకు రు. 40, హాస్టల్ క్వార్టర్స్‌లో ఉండే ప్రతి ఒక్కరికీ రోజుకు రు: 1-50 లు వసూలు చేయబడుతాయి.

ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ రాష్ట్రములోని స్థానిక సంస్థలు, ఎయిడెడ్ సంస్థల క్రింద పనిచేస్తున్న టీచర్లసంఖ్య 33 వేలు ఉంటుందని చెప్పారు. వారి వేతనాల నిర్ధారీకరణ త్వరలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకోబడుతున్నాయన్నారు

బాగేఆం ఎదుటి ఫిరంగులు

బాగేఆం ఎదురుగా ఉన్న ఖాళీ ప్రదేశంలో పడిఉన్న చారిత్రక శిథిలాలను ఫిరంగుల్ని అక్కడి నుండి తీసి భద్రపరిచే ప్రయత్నం జరుగుతున్నదనీ ప్రాచీన శిథిలమైన గన్ ఫౌండ్రి రాష్ట్ర ప్రభుత్వ రక్షణలోనే ఉందనీ విద్యామంత్రి శ్రీ పట్టాభి రామారావు తెలియజేశారు

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష

ఫీజులు : నష్టం

1959, 1960 సంవత్సరాల్లో ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షల రుసుముల క్రింద రు. 677883, రు. 6940.0 వసూలు కాగా రు. 696817 లు ఖర్చు అయిందనీ పైగా రు. 16937 లు నష్టం లభించిందనీ విద్యామంత్రి అన్నారు. 1959 లో ఫిఫ్ ఎగ్జామినర్, అసిస్టెంట్ ఎగ్జామినర్లకు గరిష్ట ప్రతిఫలముగా రు. 500, రు 250 ఉన్నాయి, కాని 1960 లో ఆ ప్రతిఫలం రేట్లు రు. 225, రు. 150కి తగ్గించబడ్డాయి హెచ్ ఎస్ సి. పరీక్షా విధానాలను స్కూల్‌టైమింగ్ అనుసరించినందున ఆ మార్పు అవసరమైంది.

ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ వ్యవహారం

ఏటా 80 వేల టన్నుల నైట్రోజన్‌ను ఉత్పత్తి చేయుటకు వీలు కొత్తగూడెంవద్ద ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ నిర్మింపబడుననీ నేడు కౌన్సిల్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి తెలిపారు. ఈ 80 వేలటన్నుల నైట్రోజన్ నుండి 45 వేలటన్నులతో 92 వందల టన్నుల యూరియా ప్రతి యేడు చేయబడుతున్నారు. భారత ప్రభుత్వ మేర్పరచిన ఫెర్టిలైజర్ సాంకేతిక సంఘం 1958లో ఈరాష్ట్రానికివచ్చి ప్రభుత్వ అధికారులతోను, వ్యవసాయదార్లతోను చర్చించారన్నారు. రాష్ట్రంలోని భూసారం, పంటల దృష్ట్యా ఇచ్చట నిర్మింపబడనున్న ఫ్యాక్టరీలో యూరియా, నైట్రో ఫాస్ఫేట్ ఉత్పత్తి చేయబడాలని ఆ సంఘం నిర్ణయించుకున్నదన్నారు. బొగ్గునుండి ఉత్పత్తి అగు అధిక శక్తివంతమగు నైట్రోజన్‌తో సౌకర్యరక యూరియా సిద్ధమగునని వారు ప్రభుత్వానికి సలహా ఇచ్చారన్నారు. మన భూములలో నైట్రోజన్, ఫాస్ఫరస్‌లు తక్కువగానుండుటచేత నైట్రో ఫాస్ఫేటును ఉత్పత్తి చేయుటకు నిశ్చయింపబడినదన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ పరిశోధన కేంద్రాలలో ప్రయోగ చర్యగా యూరియా వాడబడినదన్నారు. గత ఐదేండ్లుగా రాష్ట్రంలోని వ్యవసాయదార్లు కూడ యూరియాను వాడారన్నారు అనుభవంవల్ల నైట్రోజెనస్ ఫెర్టిలైజర్ కూడ అమోనియం సల్ఫేటంత ప్రయోజనకారి కాదనినిర్ధారింపబడినదన్నారు. కొద్ది రోజులలోనే మనకు చేరనున్న నైట్రో ఫాస్ఫేట్‌ను కొన్ని జిల్లాలలోను, అభివృద్ధి చెందిన వ్యవసాయ పరిశోధన కేంద్రాల్లోను ప్రయోగ చర్యగా విస్తృతంగా వాడ ప్రతిపాదింపబడినదని శాసనసభలో ముఖ్యమంత్రి తెలిపారు. ఈప్రయోగ చర్యల అనుభవం దృష్ట్యా ఇచట ఎటువంటి నైట్రో ఫాస్ఫేట్‌ను ఉత్పత్తి చేయాలో నిర్ణయింపబడుతుందన్నారు.

బస్సురూట్ల జాతీయీకరణ విధానంలో మార్పేమీ లేదని మరో ప్రశ్నకు విద్యామంత్రి జవాబు చెప్పారు.

శాసనవిముక్త సమాజం వైపు పురోగమనం

ఆనందాశ్రమం, జులై 18

బద్వేలు తాలూకాలో పూజ్య వినోబాజీ ఆదేశానుసారము శాసనవిముక్త సమాజ ప్రణాళిక ననుసరించి గ్రామములో తగాదాలు పరిష్కరించుకొనుటకు ప్రయత్నించుచూ గాంధీజీ ఆశించిన శాసనవిముక్త సమాజము వైపు పురోగమించుటకు ఈ క్రింది గ్రామ పంచాయతీలు ఈ క్రింది తీర్మానముచేసి వారి వారి గ్రామములలో ఈ కార్యక్రమములలో అభివృద్ధికారకై కృషిచేయుచున్నారు ఈ ఉద్యమానికి శాసనసభ్యులు శ్రీ వి. రామారెడ్డిగారు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ పి. చెన్నారెడ్డి, పి. బాలరెడ్డిగారు ఇతర గ్రామ పంచాయతీల పెద్దలు తాలూకాలోని ప్రముఖులు పూర్తిగా తోడ్పడుచున్నారు. గ్రామదాన కార్యకర్తలు శ్రీ వి. చెన్నప్ప, శ్రీ యం. దేవదాసుగ్రామ సహాయక్ శ్రీ టి పి. బాలమునిరెడ్డి గారు గ్రామములలో తిరిగి ఈ విషయమై ప్రచారము చేయుచున్నారు.

తీర్మానము: శ్రీ వినోబాజీ ఆదేశాను సారము అఖిలభారత సర్వసేవా సంఘమువారు సేవా గ్రాములో జరిపిన 12వ సర్వోదయ సమ్మేళనములో తీర్మానించిన శాసన విముక్త సమాజ ప్రణాళిక నేడు దేశమునకు యెంత యో అనుగణ్యమైనది గ్రామస్వరాజ్య స్థాపనకు పై ప్రణాళిక అత్యవసరమైనది. కాబట్టి మా పంచాయతీ గ్రామములో జరుగు తగాదాలు మొదలగునవి మా గ్రామ పంచాయతీద్వారా నే పరిష్కరించుకొనుటకు మేము ప్రయత్నించెదము. కోర్టు కు వెళ్లుట, పోలీసులకు ఫిర్యాదుచేయుట క్రమ క్రమముగా మా గ్రామ పంచాయతీద్వారా తగ్గించుకొని గాంధీజీ ఆశించిన శాసన విముక్త సమాజము వైపు మేము పురోగమించుటకుప్రయత్నించెదము. ఇందుకు ప్రయోగాత్మకముగా భారతదేశములో గ్రామదానోద్యమమునకు ప్రఖ్యాతి చెందిన బద్వేలు తాలూకాను శాసనవిముక్త సమాజ క్షేత్రమునకై మేము ఎన్నుకొనుచున్నాము.

తీర్మానములు చేసిన పంచాయతీ గ్రామములు గుంతపల్లె, రేకలకుంట, తంగెడిపల్లి, బాలాయపల్లె, చెన్నంపల్లి గోపవరము, తోట్లపల్లి, ముడుమాల, కోడూరు, ఇటుగుల్లపాడు, పుట్టాయపల్లె, గొర్లపీడు, మల్లేపల్లి, అనంతరాజపురం, యెత్తిరాజుపల్లె, పెరుళ్ళపల్లె, కొంగలపీడు, వీరప్పల్లి, మున్నెల్లి, కాలువపల్లి, మడకలవారిపల్లె, ప్రభలపీడు, పలుగు రాళ్ళపల్లె, దిరసవంచ, బద్వేలు, సౌదరివారిపల్లె, మేకలవారిపల్లె, మహానందిపల్లె, శంభవరము, దొమ్మన్నపల్లె, అక్కులరెడ్డిపల్లె, మామిళ్ళపల్లె, పెండ్లిమర్రి, కత్తెరగండ్ల, ముసల్ రెడ్డిపల్లె, వెంకట్రామాపురము, కొర్రిపాటి పల్లి, పదలకుంట్ల, చిన్నయరసాల, చల్లగదిగల, సిద్దవరం, గానుగపెంట, రంపాడు, కలసపాడు, దిగువ తంబళ్ళపల్లె.

ప్రజాసేవా సంఘం

అధ్యక్షునిగా శ్రీ చందా

లక్ష్మీనారాయణ ఏకగ్రీవఎన్నిక

హైద్రాబాదు, జులై 16

రాంగోపాల్ పేట ప్రజాసేవా సంఘం ఈనెల 12 వ తేదీన శ్రీ చందా లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన జరిగినది. ఈసమావేశానికి సుమారు 100 మందికి పైగా హాజరైనారు. ఈ సంఘం యొక్క ఆశయములు ఏమనగా వయోజన విద్య, గ్రంథాలయము, స్త్రీలకు విద్య, రాత్రి పాఠశాల, విజ్ఞాన, వినోద సాంస్కృతిక ప్రదర్శనము మొదలగువాటి గురించి శ్రీ చందా లక్ష్మీనారాయణగారు మాట్లాడారు. తరువాత ఎన్నికలు జరిగినవి.

శ్రీ చందా లక్ష్మీనారాయణ (అధ్యక్షుడు), ఉపాధ్యక్షునిగా శ్రీ ఎ రాములు, కార్యదర్శి శ్రీ సి. మాధవరావు, సహాయ కార్యదర్శి శ్రీ ఎం. రాజేంద్రరావు, కోశాధికారి శ్రీ ఎం. పెంటయ్యగార్లు ఎన్నికైనారు.

సాలుకు 50 లక్షల మంది విమానాలలో ప్రయాణం

1959-60 లో బ్రిటన్‌లోని విమాన సంస్థలూ వాటి అనుబంధసంస్థలూ దాదాపు 50 లక్షల మంది ప్రయాణీకులను చేరవేసినవి. అంటే క్రిందటి ఆర్థిక సంవత్సరంలోకంటె నూటికి 18.8 మంది ఎక్కువ.

అరెస్టయిన సిబ్బంది విడుదల వ్యవహారం

అనిర్ణీతంగా రాష్ట్ర మంత్రివర్గం చర్చలు

హైద్రాబాదు, జులై 18

కేంద్ర సిబ్బంది సమ్మె సందర్భముగా రాష్ట్రములో అరెస్టయిన వారి విడుదల సమస్యను యీవేళ రాష్ట్ర మంత్రివర్గం చర్చించింది. అయితే యిప్పుడేమీ నిర్ణయం తీసుకోబడలేదనీ మరోసారి యీ విషయాన్ని మంత్రివర్గం చర్చిస్తుందనీ నేడో రేపో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందనీ ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు వెల్లడించారు.

ప్రస్తుతం జైలులో ఉన్నవారు 600 మంది మాత్రమే ఉంటారు. మరో 500 మందిని వారు క్షమాపణ పత్రాలిచ్చినందువల్లగాని బెయిలుమీదగాని విడుదల చేయడం జరిగింది.

అరెస్టయిన వారిలో వికారాబాద్ వద్ద ఇంజన్‌ను మధ్యరాత్రిలో వదిలివేసి దిగిపోయిన ఇంజన్ డ్రైవరు మున్నగు ఉద్యోగులు కూడా ఉన్నారు.

రాష్ట్రంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం క్రింద అరెస్టయిన వారెవ్వరూ లేరని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఓంగోలులో రైల్వే స్లీపర్ల దొంగతనము

ఏడుగురి అరెస్టు; మూడుబండ్ల సామాను స్వాధీనము

(మా. వి.)

ఒంగోలు, జూలై 18

ఏడుగురు దొంగలు, రైల్వే అవరణ యందున్న 80 స్లీపర్లను (రైల్వే సామాను) దొంగిలించుకొని, మూడు బండ్లలో కొనిపోవు సందర్భమున ఒంగోలు రైల్వే పోలీసువారు అరెస్టు గావించిరి.

నడుచుచున్న గూడ్సుపెట్టెలో దొంగతనం

షేక్ యిస్మాయిల్, షేక్ జాసూ అను యిద్దరువ్యక్తులను, నడుచుచున్న గూడ్సురైలులో దొంగతనం చేస్తున్నందులకు మాచవరం-నిడుజ్రోలు స్టేషన్ల మధ్య శ్రీ కె. డి. ఆర్. విలియమ్, రైల్వే సబ్ యిన్స్పెక్టరు ఒంగోలు అరెస్టు చేసిరి. అధికారులు నాలుగు బస్తాలను స్వాధీన పరచుకొనిరి. ఈ సందర్భములో ఆరుబస్తాలు దొంగిలించబడినట్లు తెలుస్తున్నది

నిడుజ్రోలు స్టేషను వెలుపల బండి ఆగినపుడు వీరు బండిలో ప్రవేశించినట్లు తెలియుచున్నది.

భవిష్యత్తులో అంతర్జాతీయ రాజకీయ సంబంధాలు

కామన్వెల్తునమూనా కాగలదని బ్రిటిష్ మంత్రి అభిప్రాయం

లండన్, జులై 18

ముమ్ముందు అంతర్జాతీయ రాజకీయ సంబంధాలను కొన్ని విధాల కామన్వెల్తు నమూనా అయినదని కామన్వెల్తు విలేఖరుల సంఘ సమావేశంలో బ్రిటిష్ శాస్త్ర వైజ్ఞానిక శాఖ మంత్రి వైకౌంట్ హెయిల్‌షామ్ ఈమధ్యఅన్నారు. వివిధదేశాలమధ్యా సద్భావం పెంపొందించవలసిన అవసరం యీనాడు మరీ ఎక్కువైనది. అంటే ప్రతికలు స్వతంత్రంగా వ్యవహరించాలి. కనుక ఇదివరకటికంటే పత్రికల బాధ్యతలు ఎక్కువైనవన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వచ్చిన తరువాత ఇన్ని దేశాలు కలిసి కామన్వెల్తు యేర్పాటుచేసుకుని పరస్పర సద్భావంతో వ్యవహరించబోతున్నవని ఎన్నడూ ఎవరూ ఊహించలేదు. కామన్వెల్తుయేర్పాటు ఫలితంగా పత్రికా రచన చక్కగా రాణకు వచ్చే అవకాశాలు పెంపొందినవని వివరించారు.

బి. కాం- కోర్సుకు ప్రవేశాలు

హైద్రాబాద్, జులై 18

1960 - 61 సంవత్సరం, బి. కాం. కోర్సుకు చేర్చుకున్న అభ్యర్థుల జాబితాను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్సు, కామర్సుకళాశాల ప్రిన్సిపాలు కార్యాలయంలో ప్రకటిస్తారు.

అభ్యర్థులు చేరదలచుకున్న కళాశాలల ప్రాధాన్య క్రమాన్ని 20-7-60వ తేదీలోగా సైకళాశాల ప్రిన్సిపాల్‌కు తెలియజేయవచ్చు. దిగువ కళాశాలల్లో బి. కాం. కోర్సు బోధించబడుతుంది

1. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్సు, కామర్సు కళాశాల, 2. నిజాం కళాశాల, హైద్రాబాదు, 3. సికింద్రాబాదు కళాశాల.

రీసెర్చి డిగ్రీ కోర్సు లో ప్రవేశం

ఉస్మానియా విశ్వవిద్యాలయ రీసెర్చి డిగ్రీ కోర్సులలో ప్రవేశించటానికి దరఖాస్తు ఫారాలు నమోదుచేసుకునేందుకు ఆఖరు తేదీ జూలై 31, 1960.

దరఖాస్తుఫారాలు విశ్వవిద్యాలయ ప్రచురణ శాఖ డైరెక్టరు నుండి 25 న. పైసలు చెల్లించి పొందవచ్చు.

లేఖిని

సాంకేతిక శిక్షణ పొందిన వారికి 4 నెలలయినా పరీక్షలులేవు!

ఆర్యా!

కార్పెంటర్స్ షిప్ (ఎలక్ట్రికల్ రేడియో, ఆటో ఇంజనీరింగ్ మొదలగు టెక్నికల్) విద్యార్థుల రెండు సంవత్సరముల శిక్షణపూర్తయి నేటికి నాలుగు మాసములు గడిచెను గాని వారిపరీక్షలు ఎపుడు జరుగునో ఇంతవరకు నేటి నిర్ణయము జరుగలేదు విద్యార్థులు ఈ నాలుగు నెలలనుండి వృథాగా గోళ్ళు గిల్లుకుంటూ పరీక్ష తేదీలకై నిరీక్షిస్తున్నారు. ఒకవైపు మన దేశమునకు సాంకేతిక నిపుణులు కావలెనని దేశం అతివేగంగా పురోగమించ వలెనని కోరికలు కోరుచు, ఇంకొకవైపు శిక్షణ పొందిన విద్యార్థుల పరీక్షలు జరిపించే దిక్కులేని స్థితి తెచ్చుటకు కారణ మేమి? సాంకేతిక విద్యాశాఖవారేమి చేయుచున్నారు? సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరుగారికి కూడ అనేకమారులు విజ్ఞప్తి చేసినట్లు తెలియుచున్నదిగాని ఇంతవరకు ఫలితము శూన్యము. 4 మాసములనుండి శిక్షణ పొందిన సాంకేతికులు పరీక్షలు లేక తమకున్న అనుభవముకు నెమరు లేనందున మరచిపోవు అవకాశములు కలవుకదా! రెండు సంవత్సరములభ్యసించినవారికశక్తియు ప్రభుత్వంవ్యయం చేసిన డబ్బును- రెండూ వృథా కదా! కావున ఇప్పటికైనా వెంటనే పరీక్షలు జరిపించుటకు తగుశ్రద్ధ వహించవలసిందిగా ప్రభుత్వాన్ని మరియుసాంకేతిక విద్యాశాఖ డైరెక్టరుగారిని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు

తోపులబట్టి పి. దామోదర్

గడ్డి అన్నారంలోని శివాలయం

ఆర్యా!

గడ్డి అన్నారంలో ఒక శివాలయము 10 సం॥లనుండి పూజాదికములు లేకుండా బ్రాహ్మణ పట్‌వారిల పోటీలవల్ల మూసివేయబడి ఉండెను: ఈ శివాలయము గ్రామం మధ్యలో కలదు. ఇక్కడి ప్రజలందరు ఇది మంచిదికాదని 15 ఆగస్టు, 1952 నాడు దేవాలయములో పూజలు ఏర్పాటుచేసిరి. ఈ గుడి విషయమై ఒక పంచాయతి కమిటినిగ్రామ పెద్దలు ఏర్పాటుచేసి గుడి అభివృద్ధికై పాటుపడుచున్నారు. ఇప్పటికినిగ్రామ ప్రజలలో ఉత్సాహము ఉన్నది. 10-2 1954 న ఈ మందిరము బోర్డు ఆఫ్ రిలిజియస్ ఎండోమెంట్ సెక్షన్‌లో రిజిస్టరు చేయించబడినది

ఈ 8 సంవత్సరములు గడచిన తరువాత ఇప్పుడు మరల పూర్వపు పట్‌వారి తన స్వంతలాభము కొరకు కొన్ని ఇబ్బందులు కల్పిస్తున్నారు. ఆ గుడికి సంబంధించిన కొంత భూమిని గూడా తన స్వాధీనము చేసుకొన్నారు. ఈ విషయమై అధికారులకు వ్రాతపూర్వకముగా తెలియజేసినాము. కాని, ఎట్టి విధమైన చర్య తీసుకొననందున దేవాలయ అభివృద్ధిలో కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

ఇట్లు

సి. సత్యనారాయణ

కలకత్తాలో 9వేలమంది

రేడియో కార్యక్రమం

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

బుధవారం జులై 20

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 వి. అంకయ్య 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీసంగీతశిక్షణ: రాగ్ భాగేశ్రీ 8-45 వ్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, రావమ్మా భారతీ, మనలను కదిలిస్తారు: అంధత్వమును కోరినవనిత- గాంధారి ప్రసంగము, మీరు కోరిన పాట, మాటా మంతీ, మంగళం, 1-30 జి ఎమ్. ఖాన్: సారంగి, 1-40 శాస్త్రీయ సంగీత్ 1-50 తె-వా, 2-00 గ్యానీ, బృందం: భజన్ 2-10 ఉ-వా, 2-20 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 ఉన్నత పాఠశాలలకు, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ఉర్దూలో కార్యక్రమము 7-00 తె-వా, 7-15 ఆచాన్ ప్రదాన్, మలయాళంకా మణిప్రవాళ, సాహిత్య ప్రసంగము (హిందీ) 7-30 "రేడియో వార్తావాహిని" 7-40 విరామసంగీతం 7-45 ప్రజాళిక ప్రగతి: గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక సంక్షేమము, పరిచయ ప్రసంగము, శ్యామలా దేవి 8-00 విజయవాడ వలె, 8-30 వి. అంకయ్య 8-45 జి. ఎమ్. ఖాన్: సారంగి 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 ఢిల్లీనుండి రిలే 9-45 గ్యానీ, బృందం: భజన్ 10-00 బడే గులామ్ అలీఖాన్ ఖయాల్ ఖూపాలి 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు-బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె 2-10 ముసిరి సుబ్రహ్మణ్య అయ్యర్ 2-20 వి. అంకయ్య 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము, కష్టములో సుఖముంది పాట, నాట్లు నాట్లలో కొత్త పద్ధతులు, ప్రసంగము ఫిల్మ్‌గీతాల్లో ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, విశేషాలేమిటి? చేయంగల విన్నపాలు 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం. వా, 9-15 యెంకిపాటలు: ఎమ్. బాలమురళీకృష్ణ 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

వివేకవర్ధిని టెక్నికల్ స్కూల్

టెయిలరింగ్ సెక్షన్

అనుభవజ్ఞులైన వారి పర్యవేక్షణక్రింద ప్రభుత్వపరీక్షకు విద్యార్థులకు శిక్షణనొసంగబడును. ప్రవేశమునకు కనీస విద్యాయోగ్యతలు 5 వ తరగతి చ్యాసయి వుండవలెను. బాలబాలికలందరికి ప్రవేశము గలదు.

దరఖాస్తులు: హెడ్‌మాస్టర్ వి. వి. టెక్నికల్ స్కూల్. గౌలిగూడ, హైద్రాబాద్‌కు పంపవలెను.

(ఆర్, బి. మధేకర్)
గౌరవ, కార్యదర్శి.

(A. A.)

అమృతాంజనము

నొప్పులతో కూడిన వ్యాధులు ముదరకముందే కుదురుతాయి



అమృతాంజనము బాధను నివారిందడమే గాక బాధ కారణాన్ని కూడా నిర్మూలిస్తుంది, ఇది రక్త సంచయాన్ని శమింపజేసి రక్త ప్రవాహాన్ని క్రమపరచుటకు ఉపకరించును, ప్రతిసారి దీనిని అతి కొంచెమే ఉపయోగించవలసి ఉండడంచేత ఒక బుడ్డి నెలలతరబడి వస్తుంది.

"బొంబాయి-1. కలకత్తా-1. న్యూఢిల్లీ"

విజయవాడ

357 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ వలె 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైద్రాబాద్ నుండి రిలే), 1-30 పంచవర్ష ప్రణాళికా గేయాకు 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 క్లారినెట్: నిలయ విద్యార్థులు 3-45 ఉన్నత పాఠశాలలకు (హైద్రాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రేడియోవార్తావాహిని (హైదరాబాద్ నుండి రిలే) 7-40 లలిత సంగీతం: మోతే వేదకుమారి 8-00 ప్రతిక్రియ, నాటిక 8-30 ఎ.ఐ.ఆర్. వాద్యబృందము 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీతం: కె.ఎన్. వీరరాఘవన్ 9-30 (ఢిల్లీనుండి రిలే) 9-50 విరామవాద్య సంగీతం 10-00 నేదునూరి కృష్ణమూర్తి 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సమ్మెలో చేరినవారు

మామూలుగా కార్మికశిక్షణ చర్య ఉండకపోవచ్చు

న్యూఢిల్లీ, జులై 18

కేంద్ర సిబ్బంది సమ్మె జేపరతుగా విరమింప బడినందున సమ్మెలో పాల్గొన్నవారిపై ఎట్టి క్రమశిక్షణ చర్యగాని ఉండబోదని భావించ బడుతున్నది.

హింసాక్రియలకు పాల్పడిన వారిపైన, విధ్వంసకాండ జరిపిన వారిపైన మాత్రం చర్య ఉండగల దనుకుంటున్నారు. అవికూడా వ్యక్తిగతంగా వారివారి నేరాలు విచారించి శిక్షలు విధించ బడవచ్చునట.

కాంగోనుండి విడిపోవడానికి మరో రెండు రాష్ట్రాల నిర్ణయం?

కటాంగా ప్రధాని ప్రకటన

ఎలిజబెత్‌విల్. జులై 18

నూతనముగా స్వాతంత్ర్యం ప్రకటించుకున్న కటాంగా రాష్ట్ర ప్రధాని మోయిజీషాంబే నిన్న ఒక ప్రకటన చేస్తూ కటాంగా పొరుగున ఉన్నకివూ, కసై రాష్ట్రాలుకూడా కాంగో రిపబ్లిక్ నుండి విడివిడి స్వతంత్ర కటాంగాతోకలియాలని నిర్ణయించుకున్నట్లు తెలిపాడు.

కటాంగా ఫెడరేషన్‌ను అభినందిస్తూ రౌండా ఉరాంజీకి సంబంధించిన బెల్జియన్ ట్రస్టీప్రాంతము నాయకులు సందేశాలుకూడా పంపినట్లు షాంబే అన్నాడు.

ఖరీదులు హెచ్చించి, అట్టలు మార్చి లైబ్రరీలకు పుస్తకాలు సప్లయిచేసిన విక్రేతలు

---కౌన్సిల్‌లో విద్యామంత్రి వివరణ

హైద్రాబాదు. జులై 18

గ్రంథాలయాలకు పుస్తకాలు సప్లయి చేసే విషయమై పెండరులో పేర్కొన్న రేటును తొలగించి పాత అట్టలను తీసివేసి ఎక్కువరేటు వేయబడిన కొత్తఅట్టలను పుస్తకాలకు అంటించిన మూడుపుస్తక విక్రయ సంస్థల విషయాన్ని మొన్న శాసనమండలిలో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు వెల్లడించారు.

ఆయా హెచ్చురేట్లతో అట్టలు మార్చిన పుస్తక వ్యాపార సంస్థలు విశాఖపట్నం (57- 58లో), కృష్ణా (58- 59లో), గుంటూరు (59-60)లో ఉన్నాయని ఆయన చెప్పారు.

విశాఖపట్నం సంస్థ విషయంలో హెచ్చుధరఇవ్వ నిరాకరించబడిందట, గుంటూరు సంస్థ విషయంలో చెల్లించబడిన హెచ్చుధరల డబ్బు తిరిగి ఆ సంస్థనుండి రాబట్టడం జరిగిందట, కృష్ణాజిల్లా సంస్థ విషయం ఇంకా ఉపసంఘం పరిశీలనలో ఉన్నదట.

మరోప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రవేశించేముందే విద్యార్థి నుండి "తాను మూడు సంవత్సరాలు గ్రామాల్లో పని చేస్తాను" అని ఒక బాండు వ్రాయించి తీసుకునే ఉద్దేశం ప్రభుత్వానికి లేదన్నారు. అలా డాక్టర్లను గ్రామాల్లో పనిచేయాలని నిర్బంధించడంలో గల చట్ట సంబంధాంశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదట.

మద్రాసులోని తెలుగు స్కూళ్లు

మద్రాసు ప్రభుత్వం మద్రాసులోని తెలుగు పాఠశాలల్ని మూసివేసిందన్న సమాచారం ప్రభుత్వానికి తెలియదనీ సాంఘిక సంక్షేమ సలహా బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి చెన్నగంటమ్మా కృష్ణారావు అలా కొన్ని తెలుగు పాఠశాలలు మూసివేయబడినట్లు వ్రాశారనీ ఆలేఖను మద్రాసు విద్యామంత్రికి పంపగా అలాంటి దేమీ జరుగలేదని జవాబువచ్చిందనీ ఒకవేళ తెలుగు పాఠశాలలు మూసివేసినట్లు తనకు తెలిపితే తగుచర్య తీసుకొంటానని మద్రాసు విద్యామంత్రి వ్రాశారనీ మరోప్రశ్నకు విద్యామంత్రి జవాబిచ్చారు

రాష్ట్రంలో కాల్పులు, హత్యల వివరాలు

నిన్న రాష్ట్రశాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రెండు ప్రశ్నలకు వ్రాతమూలకముగా సమాధానాలిస్తూ 1959లో రాష్ట్రంలో 7 సార్లు పోలీసుకాల్పులు జరిగాయనీ 1959 జనవరి 1 నుండి సెప్టెంబర్ 15 వరకు 564 హత్యలు జరిగాయనీ తెలియజేశారు. హత్యల్లో ఎక్కువ సంఖ్య (59) కర్నూలు జిల్లాలోను తరువాత స్థానంగా (52) గుంటూరు జిల్లాలోను జరిగాయట. 411 హత్యల సందర్భంగా కేసులు పెట్టారు. 129 గురికిశిక్షలు పడ్డాయి, 107మంది విడిచిపుచ్చబడ్డారు. ఇంకా 181 కేసులు విచారణలోను 78 కేసులు దర్యాప్తులోను ఉన్నాయి.

అసెంబ్లీలో మంత్రుల హామీల తదనంతరం

రాష్ట్రశాసన సభ 7వ సమావేశం నుండి 9వసమావేశంవరకు అసెంబ్లీలో మంత్రులు 1999 హామీలు ఇచ్చారు. వాటిని ఆయా శాఖలకు జవాబులకై పంపగా 478 జవాబులు వచ్చాయి, 721 జవాబులు రానేలేదని నిన్న శాసనసభలో ప్రభుత్వ హామీల కమిటీ రెండవ నివేదికను దాని అధ్యక్షుడు శ్రీ పి. వి. నరసింహారావు ప్రవేశపెట్టగా వెల్లడైంది.

కొత్తకొండ పోలీసు కాల్పులకు కారణం

కరీంనగరం జిల్లా కొత్తకొండలో గత జనవరి నెలలో పోలీసులు కాల్పులకు దిగిన పరిస్థితులను నేడు రాష్ట్రశాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య వివరించారు. ఆపూరిలో రథోత్సవాన్ని పురస్కరించుకొని ఒక వినోద ప్రదర్శన జరుగుతుండగా కొందరు ప్రేక్షకులు టిక్కెట్టుకొని యుండిరి. కాని ఆప్రదర్శనలోని "మృత్యుచక్రం" అను కట్టడం విరుగుటవల్ల కొందరు ప్రేక్షకులు గాయపడుటచే ఆరోజు ప్రదర్శన ఆపు చేయబడుటచే టిక్కట్టు కొన్నవారు డబ్బు తిరిగి ఇవ్వాలని కోరారు, కాని ప్రదర్శన యజమానిఅందులకు నిరాకరించగా ప్రేక్షకులు దుండగానికి దిగి కర్రకట్టడాలకు నిప్పంటించగా పోలీసులు వచ్చి దాన్ని చల్లార్ప ప్రయత్నించగా మూకలు వారిని చుట్టుముట్ట ప్రయత్నించారు. యింతలో పోలీసులు బెత్తపు ప్రయోగం చేసి నాప్రయోజనం లేకపోయేటప్పటికి ఆత్మరక్షణకు కాల్పులకు దిగారని ముఖ్యమంత్రి తెలిపారు.

అస్సాంలో శాంతి సామనస్యాల స్థాపన

కాంగ్రెస్ వాదులు వెంటనే పూనుకోవాలని ప్రధాని నెహ్రూ సలహా

గౌహతి, జులై 18

రాష్ట్రభాషా వివాదంవల్ల అస్సాములో ఏర్పడిన కల్లోలాల కాంగ్రెసు వాదులు సరిగా ఎదుర్కొని ప్రజలలో విశ్వాసాన్ని శాంతినీ త్వరితగతిన స్థాపించకపోయినచో కాంగ్రెస్ సంస్థపట్ల వారు తమ విధుల సరిగా నిర్వర్తించడంలేదని భావించవలసి రాగలదని ప్రధాని నెహ్రూ నిన్న కాంగ్రెస్ వాదుల సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

రాష్ట్రమంతటా కాంగ్రెస్ వాదులు పర్యటించి శాంతిని సామనస్యాన్ని స్థాపించాలన్నారు. తగు నాయకత్వం లేక యువకులు తప్పుడుత్రోవన పడుతున్నారని అన్నారు.

ఆంధ్రలో అరెస్టు చేయబడిన కేంద్ర ఉద్యోగులు

విజయవాడ, జులై 18

కేంద్ర ఉద్యోగులు జరిపిన సందర్భంగా ఆంధ్రప్రాంతంలో 556 మంది అరెస్టు చేయబడినారు. వీరిలో 328 పి అండ్ టి శాఖకు 111 మంది రైల్వేలకు మిగతవారు ఇతర కేంద్ర శాఖలకు చెందినవారు.

...—

వాణిజ్యవార్తలు

మెర్స్ కల్వసూర్యనారాయణ సర్వంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైద్రాబాదు
ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జులై 18

(పల్లా ఒక్కంటికి 130 శేర్లు)

నానకరాలు	68-0-0 72-0-0
గర్కలు	58-0-0 61-0-0
పాలకుర్లు	64-0-0 67-0-0
24 నంబర్లు	74-0-0 75-8-0
బంగారుతీగెలు	73-0-0 75-0-0
గుజ్జులు	67-0-0 70-0-0
గొట్టెవియ్యం	57-0-0 58-0-0
కుసుమవియ్యం	68-0-0 69-0-0
దొడ్డు వియ్యం	60-0-0 63-0-0
నెంబర్లు॥	62-0-0 66-8-0
సాంబర్లు॥	
కొత్తసాంబర్లు	74-0-0 79-0-0
నూకలు	40-0-0 49-0-0
వరంగల్ సాం. పా॥	
బన్సిగోధుమలు	78-0-0 8 -0-0
కుస్మలు	63-0-0 67-0-0
కందులుపెద్దవి కొ॥	53-0-0 55 8-0
కందులుచిన్నవి కొ॥	46-0-0 50-0-0
మినుములు	54-0-0 57-0-0
సెనగలు	49 8-0 50-8-0
బెల్లం	56-0-0 64-0-0
పెసళ్ళు కొ॥	50-0-0 54-0-0
తెల్లజొన్నలు	49-8-0 53-0-0
పచ్చజొన్నలు	47-0-0 47-8-0
మిరపకాయలు	230-0-0 270-0-0
ఎనుపు	125-0-0 130-0-0
ఉల్లిగడ్డ కొ॥	11-0-0 14-14-0
చింతపండు కొ॥	80-0-0 110-0-0
నల్లవులువలు	39-12-0 40-0-0
తెల్లనువ్వులు	125-0-0 140-0-0
సద్దలు	44-0-0 47-0-0
పెద్ద కందిపప్పు	75-0-0 78-0-0
దిన్న కందిపప్పు	63-0-0 70-0-0
సెనగపప్పు	61-0-0 61-8-0
పెసరపప్పు	72-0-0 75-0-0
మినుప పప్పు	75-0-0 77-0-0
ఆముదాలు	76-0-0 77-0-0
లంకపిండి	51-0-0 54-0-0
ఇలాతికాయ చి॥	69-0-0 76-0-0
యెర్రనువ్వులు	120-0-0 122-0-0
యెర్రబొబ్బర్లు	53-0-0 54-0-0
(12 శేర్ల మణుగు)	
అల్లం	8-0-0 9-8-0
యెల్లిగడ్డ	4-8-0 6-12-0
పల్కునూనె	21-8-0 22-0-0
ఆలుగడ్డ	4-6-0 4-10-0
(16 శేర్ల మణుగు)	
ధనియాలు	20-12-0 22-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించాము. గిట్టిన సరుకులు పంపవచ్చును; తెప్పించుకోవచ్చును.

ఇంగ్లీష్ రచయితలకు భారతదేశం ఇతివృత్తం

లండన్, జులై 18

లండన్‌లోని కింగ్స్ కాలేజీలో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంగ్లీష్ ప్రధానాధ్యాపకుడు శ్రీ కె విశ్వనాథం పరిశోధనలు పూర్తి కావస్తున్నవి. బ్రిటిష్ కౌన్సిల్ ధన సహాయంతో 1959 అక్టోబరునుంచి ఈ పరిశోధనలు చేస్తున్నారు. స్కాట్ వ్రాసిన నవల "దిసర్జన్స్ డాటర్" నుంచి సోమర్ సేట్ మామ్ నవల "దిరేజర్స్ ఎడ్జి" వరకూ ఇంగ్లీష్ రచయితల రచనలలో భారతదేశం ఇతివృత్తంగా ఉన్నదని శ్రీ విశ్వనాథం చెప్పారు. ఆక్స్‌ఫర్డు, కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయాలకు వెళ్లివచ్చారు. కేంబ్రిడ్జి విశ్వ విద్యాలయంలో ప్రముఖ నవలా రచయిత శ్రీ ఇ ఎమ్. ఫార్‌స్టర్ నూ ఆచార్య పి.ఎస్. లూయిస్ నూ కలుసుకున్నారు. బ్రిటన్‌లోని గ్రంథాలయ సౌకర్యాలు చాలా సంతోషం కలిగించినవన్నారు శ్రీ విశ్వనాథం.

సమ్మెవిరమణ తర్వాత మొదటిరోజు

జంట నగరాల్లో అన్నిఆఫీసుల్లో పూర్తి సిబ్బంది హాజరు

హైద్రాబాద్, జులై 19

జంట నగరాల్లోని అన్ని రైల్వే, తంతి తపాలా శాఖల కార్యాలయాలన్నీ యీవేళ పూర్తి సిబ్బందితో పని ప్రారంభించాయి.

కేంద్ర సిబ్బంది సమ్మె జేపరతుగా విరమింప బడడంతో లాలాగూడాలోని రైల్వే వర్క్ షాపు, లోకోషెడ్డు కూడా పూర్తి సిబ్బందితో పని మొదలుపెట్టాయి.

అయినప్పటికీ సమ్మె విరమించి ఉద్యోగులు, కార్మికులు తిరిగి పనిలో చేస్తున్నప్పుడు దుస్సంఘటనలు జరుగకుండా జాగ్రత్తకై పోలీసులు తమ గస్తీ సాగిస్తూనే ఉన్నారు.

సమ్మె విరమించ బడినందుకు ఐ ఎన్. టి. యు సి. స్థానిక కార్యదర్శి శ్రీ ఎం. ఏ. రషీద్ అభినందనలు తెలిపారు. అరెస్టయిన నాయకుల్ని విడుదల చేయాలనీ కోర్టుల్లో కేసుల్ని ఉపసంహరించుకోవాలనీ తిరిగి సంప్రదింపులు సాగాలనీ ఆయన ఆశించారు.

చంపావతీ నదిపై రోడ్డు వంతెన

నిర్మాణం వెంటనే చేపట్టాలని

పి. డబ్ల్యు. డి. మంత్రికి మెమోరాండం

హైద్రాబాద్, జులై 18

శ్రీకాకుళం జిల్లాలోని గజపతి నగరం వద్ద చంపావతీ నదిపై రోడ్డు వంతెన నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలని పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజును కోరుతూ శ్రీ టి. సన్యాసినాయుడు (ఎం ఎల్. ఏ.) మరి ముగ్గురు శాసన సభ్యులు ఒక మెమోరాండంను సమర్పించారు.

ఈ రోడ్డు వంతెనద్వారా ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా రాష్ట్రాల మధ్య రాకపోకల సౌకర్యాలు అభివృద్ధి చెందగలవనీ కేంద్ర ప్రభుత్వం దీనికై డబ్బు మంజూరుచేసిఉంచిందనీ రాష్ట్ర ప్రభుత్వం ఆడబ్బును వినియోగించి పని ప్రారంభించడమే ఆలస్యమనీ వారు తమ మెమోరాండంలో పేర్కొన్నారు.

పంచాయత్ సమితి అధ్యక్షులకు గౌరవవేతనం

రు. 100 ఇవ్వ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

విజయవాడ, జులై 18

రాష్ట్రంలోని పంచాయతీసమితుల అధ్యక్షులకు నెలకు నూరు రూపాయల గౌరవ వేతనాన్ని ఇచ్చుటకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదని ప్లానింగ్ మరియు స్థానికస్వపరిపాలనా మంత్రి పి. రంగారెడ్డి ఇక్కడ తెలిపారు.

వీరు ఇక్కడ కృష్ణా గుంటూరు జిల్లాల పంచాయతీ సమితుల అధ్యక్షుల సమావేశాన్ని ప్రారంభించారు. ఈజిల్లాలలో పంచాయతీ సమితులు సక్రమంగాపనిచేస్తున్నందుకువీరుసంతృప్తిని ప్రకటించారు. మూడవ ప్రణాళికలో అలాట్ చేయబడే డబ్బును పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు.

కాంగో సైనికాధికారి నిర్బంధం

ఎలిజబెత్‌విలా, జులై 18

కటంగా భద్రతా దళాలు కాంగో సైనికదళాల ప్రధానాధికారి జనరల్ లాన్‌దుల్లాను పట్టుకున్నాయని తెలుస్తున్నది.

నగరవార్తలు

అభ్యుదయ యువక సమితి

ప్రోగ్రెసివ్ యూత్స్ అసోసియేషన్ అసాధారణ సర్వసభ్య సమావేశము 17 జులైనాడు ముషీరాబాద్‌లోని పార్కులో శ్రీ ఎ హన్మంతరావు అధ్యక్షతన జరిగినది. మారిన పరిస్థితుల ననుసరించి సమితి తనక్రొత్త నియమావళిని ఆమోదించినది. ఇకముందు అధిక ఉత్సాహముతో పని చేయుటకు నిశ్చయించుకున్నారు అసోసియేషన్ వారు క్రొత్త నియమావళి ప్రకారం ఎన్నికలు జరిగాయి; వాని వివరాలు ఇవి:—

అధ్యక్షులు శ్రీ యుతులు ఎ హన్మంతరావు, ఉపాధ్యక్షులు కె. యాదవరెడ్డి, ప్రధానకార్యదర్శి ము॥ జహురుల్ హసన్, కార్యదర్శి కె. నర్సింగరావు, కోశాధిపతిని ఇ. రాజన్.

వెటర్నరీ సైన్స్ కాలేజి యూనియన్

ఉస్మానియా విశ్వవిద్యాలయం వెటర్నరీ సైన్స్-పశు సంవర్ధకశాఖల కళాశాల విద్యార్థి యూనియన్‌కు 1960-61 సంవత్సరానికి యీ దిగువ వారు ఎన్నికయ్యారు:

ఎం. రాజారెడ్డి (అధ్యక్షుడు), ఎం. విక్రంరెడ్డి (ఉపాధ్యక్షుడు), సత్యపాల్ రెడ్డి (ప్రధాన కార్యదర్శి). ఎన్. వెంకటేశ్వరరావు (సంయుక్త కార్యదర్శి), కె. పాండురంగారావు (కోశాధిపతి), మేఘరాజ్ (గేమ్స్ సెక్రటరీ) ఎ. ఎన్. ప్రభాకరరావు (ఎంటర్‌టైన్‌మెంటు సెక్రటరీ), సయ్యదలీ అక్బర్ (సాహిత్య కార్యదర్శి).

డ్రగ్ బ్యాంకు డిపాజిట్ కేంద్రాలు

హైద్రాబాద్‌లో డ్రగ్ బ్యాంకు ఏర్పాటు విషయమై ఇటీవల ఆంధ్రప్రదేశ్ కెమిస్టులు, డ్రగ్గిస్టుల అసోసియేషన్ కార్యదర్శి డా॥ రమేశ్ గాంధి వాడని మందులను డ్రగ్ బ్యాంకుకు విరాళమివ్వాలని విజ్ఞప్తి చేసి ఉన్నారు. ఇప్పుడు ఆ డ్రగ్గులు డిపాజిట్ చేయడానికి యీ దిగువ కేంద్రాలు ప్రకటించబడ్డాయి:

హైద్రాబాద్ కెమికల్ సప్లయిస్ (ప్రయివేట్) లిమిటెడ్- సుల్తాన్ బజార్‌లో సెంట్రల్ బ్యాంకు ఎదురుగా; అలెంబిక్ డిస్ట్రిబ్యూటర్స్ లిమిటెడ్-బ్యాంకువీధి, సుల్తాన్ బజార్; రాయల్ మెడికల్ హాల్-ఏజన్సీ డిపో, అఫ్‌జల్‌గంజ్; దీంమెడికల్ హాల్ చార్మినార్; మహావీర్ మెడికల్ హాల్-చిక్కడపల్లి; శాంతి ఏజన్సీ-రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్; అమర్ మెడికల్ హాల్-స్టేషన్‌రోడ్, సికింద్రాబాద్; అనంత్ మెడికల్ హాల్-షాజ్‌మహల్ హోటల్ వద్ద, సికింద్రాబాద్,

ఫిల్‌ఖానా వైశ్యభవనం

ఫిల్‌ఖానా వైశ్యభవనం మేనేజింగ్ కమిటీ సమావేశమై శ్రీ కరేపల్లి అంజయ్యగుప్త బౌదార్యాన్ని ప్రశంసిస్తూ తీర్మానం కావించింది. శ్రీ అంజయ్యగుప్త వైశ్య భవనం మొదటి అంతస్తుపై ఒక హాలు నిర్మాణానికి ఖర్చు భరించడానికై బౌదార్యం ప్రకటించారు.

6 వ సంయుక్త వారము
తిరుమల పిక్చర్స్ వారి
సమాజం
(తెలుగు)
రాజనులోచన, గిరిజ, జగ్గయ్య.
సాగర్
హైద్రాబాద్.
రాజేశ్వర్
సికింద్రాబాద్.
ఆటలు: 6-0 మరియు 9-45
మీ సీట్లను అడ్వాన్సుగా బుక్‌చేసుకోండి!
—చక్రమియా విడుదల.
(Trupix)

9 వ సంయుక్త వారం
కమల్ అమ్రోహిస్
దిల్ అప్నా ఔర్ ప్రీత్ పరాయి
రాయల్
హైద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-15, 3-15, 9-30
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.
(Trupix)

ముఠాతత్వాల విడనాడి అభివృద్ధికి పాటుపడాలి

కర్నూలు జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుని ఉద్బోధ

కర్నూలు, జులై 18

"ముఠాతత్వాలపైదృష్టినికేంద్రీకరించకుండా తాలుకాభివృద్ధికై ప్రతివారు కృషిచేయాలి" అని జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ఈమధ్యన తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి శాసనసభనుండి తిరిగి ఎన్నికైనందుకు శ్రీ సుబ్బారెడ్డిని అభినందిస్తూ నందికొట్కూరు తాలూకా; పట్టణ కాంగ్రెసు సంఘాలు సన్మాన సభ ఏర్పాటుచేసినారు. ఈసభకుతాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు చిబనిరెడ్డి, ఐ. తిమ్మారెడ్డి శేషగిరిరావు, తిలక్, గంగిరెడ్డి, తిరుపతయ్యఆచారి, యం. హుసేనప్ప, సంగయ్య యింకా తదితరులు శ్రీ సుబ్బారెడ్డి తాలుకాకు చేసిన సేవను కొనియాడుతూ మాట్లాడారు.

శ్రీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పదవులే కాంగ్రెసు కార్యకర్తల ప్రధాన ఆశయాలుకారాదు. కాంగ్రెసు కార్యకర్తలుగా వుండి ప్రజాసేవ చేయడము మంచిదని తెల్పారు.

(మా. వి.)

నకిలీచేతులను కదలించే కొత్త సాధనం

లండన్, జులై 18

చేతులులేనివారు-చేతులకు సంబంధించిన కండరాలను కదలించి నకిలీ చేతులతో పనిచేసుకునేందుకుఉపయోగపడేకొత్త సాధనంతయారయినది. కండరాలను ఆనుకుని విద్యుదావాహక "వాహనా"లుంటయ్. వాటిని ఆనుకుని సంక్షిప్త వాయుపూరితపరికరాలు ఉంటయ్. కండరాలను కదలించగానే పరికరాలు పనిచేస్తవి. చిన్న చిన్న పనులు చేసుకోవచ్చు.

పత్రికా యజమాని అరెస్టు

రాజకోట, జులై 18

"హైహింద్" అను స్థానిక దిన పత్రిక యజమాని శ్రీ నరోత్తమదాస్ ఎన్. షా యీఉదయం అత్యవసర సర్వీసుల నిర్వహణ ఆర్డినెన్సుప్రకారం అరెస్టుచేయబడి బెయిలుమీద విడుదల అయ్యారు.

ఇద్దరు హాలీవుడ్ నటులు

అరబ్ లీగ్‌చే ప్రత్యర్థులుగా పరిగణన

డెమాస్కస్, జులై 18

ఇజ్రాయిల్ బాయికాట్ ఉద్యమానికి చెందిన అరబ్ లీగ్ కేంద్రకార్యాలయం నుండి వెల్వడిన ఒక ప్రకటన ప్రకారం హాలీవుడ్ ఫిలిం స్టార్స్ డాన్ కేయీ, జెఫ్ ఛాండ్‌లర్‌లు ప్రత్యర్థి జాబితాలలో చేర్చబడ్డారని తెలుస్తున్నది. ఈ ఇద్దరూ ఇజ్రాయిల్‌కు అనుకూలంగా పనిచేస్తున్నారట.

వీరిని అరబ్ దేశాలలోకి రానీయరట.

7 వ సంయుక్త వారము
అలంకార్ చిత్రా వారి
సర్ హద్
తా: దేవానంద్, సుచిత్రాసేన్.
అశోక్
హైద్రాబాద్.
ప్యారడైజ్
సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు: 6-15, 9-45.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
—చిత్రకళా పిక్చర్స్ విడుదల.
(Trupix)

14 వ సంయుక్త వారము
గురుదత్స్
చౌధ్వీ కా చాంద్
ప్రభాత్ హైద్రాబాద్.
ఆటలు: 3-15, 6-30, 9-30 గం॥
అలంకార్ సికింద్రాబాద్.
ఆటలు: 6-30, 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల
(Trupix)

అనంతలక్ష్మి ఆయుర్వేద కళాశాల

స్టేషన్‌రోడ్, ... వరంగల్.

1956 లో స్థాపితం.

పై కళాశాలలో ఆయుర్వేద ప్రీ ప్రొఫెషనల్ కోర్సు చదువుటకు తెలుగు తెలిసిన విద్యార్థులు పి. యు. సి. లేక అందుకు సమానమైన అర్హతలుకల్గి సైన్సు సబ్జక్టులు తీసుకొనినవారు ది. 30-7-60 వరకు దరఖాస్తు చేయవచ్చును. ఒక సంవత్సరము (ప్రీ-ప్రొఫెషనల్ కోర్సు తర్వాత 4½ సంవత్సరము శిక్షణ ప్రభుత్వము వారు నిర్ణయించు పాఠ్య ప్రణాళిక ప్రకారము ఇవ్వబడును స్వయముగా గాని, మనియార్డరుద్వారాగాని రు. 1/- ప్రిన్సిపాల్ గారికి చెల్లించి దరఖాస్తుఫారము పొందగలరు.

వరంగల

గ్రామ వార్తలు

శ్రీ రాజరాజ నరేంద్ర ఆంధ్ర భాషానిలయము

వరంగల్, జులై 18

రాజరాజనరేంద్ర ఆంధ్రభాషా నిలయములో శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావుఎడ్వొకేటుగారి నిర్యాణమునకు సంతాపము వెలిబుచ్చుతూ సంతాప సమావేశము ఈమధ్య జరుపనైనది. అందు యీకింది తీర్మానము ఆమోదించనైనది.

"నిలయాధ్యక్షులు, ఆదర్శపురుషుడు, మహామేధావి, ప్రఖ్యాతస్థానిక న్యాయవాది, వివిధ ప్రజాహిత సంస్థలకు ఆధార భూతులు, మాతృతోత్సాహులు మాదిరాజు రామకోటేశ్వరరావు పంతులుగారి నిర్యాణమునకు నేటి సభ తన గాఢసంతాపమును వెలిబుచ్చుచున్నది. కీర్తిశేషుని పుత్రునికి తన సానుభూతిని తెలుపుతున్నారు. కీర్తిశేషుని యాత్మకు శాంతిని గలుగచేయుటకుఈశ్వరుని ప్రార్థించుచున్నది.

(ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము)
ఇన్‌స్పెక్టొరేట్ ఆఫ్ గర్ల్స్ స్కూల్, హైద్రాబాదు,
కార్యాలయము: బషీర్ బాగ్.

ప్రకటన

దిగువ వ్రాయబడిన శిక్షణింగ్ కోర్సులకై స్త్రీ అభ్యర్థులనుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. రెండేండ్లకు తక్కువ సర్వీసుగల ఉపాధ్యాయులుకూడ(TemporaryTeachers) దరఖాస్తులు పంపుకోవచ్చును. ప్రతి గ్రేడు శిక్షణింగు కాలపరిమితి రెండు సంవత్సరాలు.

1. సెకండరీ గ్రేడు బేసిక్ శిక్షణింగు — ఉర్దూ
2. ,, ,, — తెలుగు
3. హైయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు — తెలుగు

1. సెలెక్టయిన సెకండరీగ్రేడు అభ్యర్థులకు రూ. 35-0, హైయ్యర్ ఎలిమెంటరీ అభ్యర్థులకు రూ. 30-0 నెల ఒక్కంటిచొప్పున స్టయిఫండ్సు యివ్వబడును.

2. సెకండరీ గ్రేడుకై హెచ్. యస్. సి. (H. S. C.) లేక యస్. యస్. యల్. సి. (S. S. L. C.) మరియు హైయ్యర్ ఎలిమెంటరీ గ్రేడుకై క్రొత్త ఎనిమిదవ తరగతి (New 8th Class) లేక పాత 7వ తరగతి (థర్డుఫారం) విద్యాయోగ్యత లుండవలయును.

3. ఈ యోగ్యతలుగల అభ్యర్థులు కావలసిన సంఖ్యలో లేని పక్షాన హిందీ భూషన్, తెలుగు విశారద, మున్షీ యోగ్యతగల అభ్యర్థులు 'తీసుకొన' బడుదురు.

4. అభ్యర్థుల వయస్సు 1-8-60 రోజున 15 సం॥ నుండి 25 సం॥ వరకుండవలయును.

పై నుదహరింపబడిన అర్హతలు గలవారు ఇన్‌స్పెక్ట్రెస్ ఆఫ్ గర్ల్స్ స్కూల్స్, హైద్రాబాదు, బషీర్ బాగ్ కార్యాలయమునకు (Office of the Inspectress of Girls Schools, Hyderabad, Bashir bagh, Hyderabad) దరఖాస్తులు 27-7-60 తేదీ వరకు చేరునట్టుగా పంపవలయును. తదనంతరము పంపిన దరఖాస్తులు తీసుకొనబడవు.

మహబూబియా బాలికల ఉన్నత పాఠశాలలో (Mahabubia Girls High School) అభ్యర్థుల ఇంటర్వ్యూ క్రింద వ్రాయబడిన తేదులలో కాగలదు. అభ్యర్థులు తమ తమ యోగ్యతా పత్రములతో ఇంటర్వ్యూకై రాగలరు. ఇంటర్వ్యూకై ప్రత్యేక ఉత్తర్వులు పంపబడవు.

1. సెకండరీ గ్రేడు శిక్షణింగ్ — ఉర్దూ — 28-7-60
2. ,, ,, — తెలుగు — 29-7-60
3. హైయ్యర్ ఎలిమెంటరీగ్రేడు — తెలుగు — 30-7-60

సెలెక్టుఅయిన అభ్యర్థుల పట్టిక 31-7-60 (4 P. M.) రోజున ఇన్‌స్పెక్ట్రెస్ ఆఫ్ గర్ల్స్ స్కూల్స్, హైద్రాబాదు, బషీర్ బాగ్, కార్యాలయము నోటీసుబోర్డు పైన పెట్టబడును.

మా వద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము
సీతాకళ్యాణము (బాలకాండ)
(డెమ్మిసైజు 187 పేజీలు) — రూ. 3 మాత్రమే

(2) గోవింద రామాయణము
సీతావియోగము (ఉత్తరాకాండ)
(డెమ్మిసైజు 129 పేజీలు) — రూ. 3 మాత్రమే

భవాని భట్టాచార్య విరచిత

(3) సొమెనీ హంగర్సు- సవల
(తెలుగు అనువాదము)
డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజిపేరే) — రూ. 2-10

మేనేజరు
గోలకొండ పత్రిక
బషీర్‌బాగ్‌రోడ్, హైద్రాబాద్.

Eidted Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Printing Press Hyderabad A. P.

జోగిపేటలో ప్రణాళికా సప్తాహం

జోగిపేట, జులై 18

భారత దేశ పంచవర్ష ప్రణాళికా ప్రచార వారోత్సవ సందర్భమున సహకార సంఘముల పక్షమున స్థానిక మార్కెటు క్లాక్‌టవర్ వద్ద జాతీయ పతాకం 14 వ తేదీ ఉదయం శ్రీ కడం బాలప్ప (ఉన్ని పారిశ్రామిక సహకారసంఘ కార్యదర్శి) సహకార పతాకం శ్రీ చిట్టెల నారాయణ (చేనేత సహకార సంఘ కార్యదర్శి) ఎగురవేశారు. తర్వాతబ్యాండుమేళాలతో ప్రభుత్వాధికార్లు, సహకార సంఘ కార్యకర్తలు ఊరేగింపు క్లాక్‌టవర్ నుండి తహసీల్ పంచాయత్ సమితి రోడుగుండా జరిగి ఉన్ని పారిశ్రామిక సహకార సంఘ కార్యాలయావరణలో శ్రీ జి. సంగమేశ్వర్ సంగం (అంబర్ చరఖా సహకార సంఘాధ్యక్షులు) అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. పంచాయతిసమితి ఉపాధ్యక్షులు శ్రీ జలగంటి చంద్రయ్య ఆర్య, శ్రీరంగరావు ఎడ్వొకేటు శ్రీ ప్రసాదరావు వి. డి. ఒ; శ్రీ వి. లక్ష్మణ్ ప్రసాద్ (ఉన్ని పారిశ్రామిక సహకార సంఘ సం॥ కార్యదర్శి) శ్రీ వి. రాంమూర్తిగారు పరిణాళికల గురించి సహకార క్షేత్రముల గురించి దేశ పరిస్థితుల గురించి విద్యావిధానం సమ్మెలు నిర్మాణ కార్యక్రమములు ప్రాజెక్టుల గురించి చెప్పారు.

(స్వ. వి)

నార్సింగిలో 9 వ తరగతి ప్రారంభోత్సవం

నార్సింగి, జులై 18

నార్సింగిలోని ప్రభుత్వ జూనియర్ బేసిక్ పాఠశాలలో హైద్రాబాద్ జిల్లా పరిషద్అధ్యక్షుడు డా॥ ఎం. ఎస్. లక్ష్మి నరసయ్య గత వారంలో 9 వ తరగతికి ప్రారంభోత్సవం జరిపారు. రాజేంద్రనగర్ సమితి అధ్యక్షుడు శ్రీ పరమయ్య అధ్యక్షత వహించారు. స్థానిక విద్యాసంఘం కార్యదర్శి శ్రీ నాగలింగప్ప నివేదిక సమర్పించారు. ఈ పాఠశాలను సమగ్రమైన హైస్కూలుగా మార్చడానికి తోడ్పడాల్సిందిగా పౌరుల్ని కోరుతూ శ్రీ నర్సారెడ్డి (వి. డి. ఓ), డా॥ యాదగిరి, శ్రీ రామచంద్రరావు, శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం (హెడ్మాస్టర్) ప్రసంగించారు.

కన్నెపల్లిలో మాధ్యమిక పాఠశాల ప్రారంభం

కన్నెపల్లి, జులై 18

నిర్పూర్ తాలూకాలోని కన్నెపల్లి గ్రామంలో 11వ తేదీనాడు కన్నెపల్లి ప్రాథమిక పాఠశాలమాధ్యమిక పాఠశాలగా మార్చినారు. ఆరవ తరగతి ప్రారంభోత్సవము గ్రామ విద్యత్సంఘాధ్యక్షులు శ్రీ నల్లగొండ రాధాకృష్ణయ్యచేతపబడినదిఅనంతరంపాఠశాలలోఒకసమావేశం వీరి అధ్యక్షతన జరిగినది.ప్రధానోపాధ్యాయులుశ్రీ వి. కమలాకర్ రావు పాఠశాల పరిస్థితులను గురించి సంభాషించిరి. అనంతరం శ్రీ సి. లక్ష్మణ్ రావు విద్యార్థులకు "శ్రీ కాళహస్తి మహాత్మ్యము" గురించి ప్రత్యేక పాఠము నొసంగిరి. తర్వాత కన్నెపల్లి గ్రామ సర్‌పంచ్ శ్రీ గంగాబాలాజి, పాఠశాలాభ్యుదయమును గురించి బోధించిరి,

త్రాచుపాము కాటుకు స్త్రీ మృతి

మేడ్‌చల్, జులై 18

మధ్య వయస్కు అయిన సోమమ్మ అనుస్త్రీ- వడ్డెర- యిటీవల త్రాచు కాటునకు మరణించింది.

స్థానిక రామలింగేశ్వర దేవాలయం వద్ద నివసిస్తున్న యీమె అర్ధరాత్రి మంచినీళ్లకై కుండవద్దకు పోగా అక్కడ గజన్నర పొడవుగల కోడె త్రాచు పడగెత్తి లేచి చేతిమీద కాటు వేసింది. త్రాచును ప్రక్కకు త్రోసి చేయాలని ఆమె ప్రయత్నించగా మళ్ళీ కాటుపడింది. ఆమె చచ్చిపోయిందని. అమెకేకలు విని వచ్చిన వారు త్రాచునుకూడా చంపి దహనం చేశారు.

మునిసిపల్ యింజనీరు ట్రాన్స్‌ఫర్

వెల్లూరు, జులై 18

స్థానిక మునిసిపల్ యింజనీరు టి. వెంకటస్వామిగారు యిచ్చట నుంచి కాకినాడకు బదిలీఅయిన సందర్భంలో స్థానిక "ప్రేమసమాజం" సంపాదకులు శ్రీ అప్పల ఆంజనేయులు గుప్తాగారు గొప్ప విందునేశారు. ఈవిందుకు పుర ప్రముఖులు తదితర మిత్రులు చాలామంది పాల్గొన్నారు. ఈ సందర్భమున జరిగిన సభకు శ్రీయుతులు పేడూరు లక్ష్మణ గుప్తాగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులకును యింజనీరుగారికిని శ్రీ గుప్తాగారు పుష్పమాలాలంకరణ చేసి ఈలాంటి యింజనీరుగారు మన పట్టణం వదిలి వెళ్ళడంలో పట్టణ ప్రజలకు విచారమైనను వారు యింకా ఎక్కువ పదవిలోకి వెళ్ళుట సంతోషమనియూ తెలిపిరి. విందు స్థానిక ప్రకాశ్ భవన్‌లోని సర్వోదయ మందిరమందు సర్వోదయ సిద్ధాంతముగా జరుపబడినది.

(మా. వి.)

రాకపోకలు

ఉపముఖ్యమంత్రి, శ్రీ కె. వి. రంగారెడ్డి, జూలై 20 వ తేదీ ఉదయం 8-0 గంటలకు బయలుదేరి ఆలేరు వెడతారు, అక్కడనుంచి నగరం, వర్ధమాన కోట (సూర్యాపేట తాలూకా), సూర్యాపేట, పహాడ్ పేట పర్యటించి, తిరిగి జూలై 22 వ తేదీ ఉదయం 9-0 గంటలకు రాజధానికి తిరిగివస్తారు.

కార్మిక వివాదం

హైద్రాబాదు, జులై 18

ఏలూరులోని శ్రీకాళికా బియ్యం, నూనె మిల్లుల యజమానులకూ, కార్మికులకూమధ్య జీతాల డిమాండ్ల విషయంలో కార్మిక వివాదంయేర్పడినందువల్ల, ఈవివాదం గుంటూరు కార్మిక న్యాయస్థానం తీర్పుకు పంపబడినది.

హైద్రాబాద్‌లో మతశక్తుల విజృంభణకు కారణాలు

నగర గోష్ఠిలో వెల్లడయిన అభిప్రాయాలు

హైద్రాబాద్, జులై 18

ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ వ్యతిరేక మతశక్తుల విజృంభణ కారణములపై జరిగిన చర్చాగోష్ఠిలో రాష్ట్ర హోం మంత్రి ఎం. నరసింగరావుగారు ప్రసంగిస్తూ ఎన్నిమత తదితర విభేదాలున్నా భారతదేశమూలైక్యత స్థిరంగానే ఉండగలదన్నారు. ఆంధ్రప్రదేశ్ యువజన సంక్షేమ మండలి అధ్వర్యంలో థియోసాఫికల్ హాలులో ఈ గోష్ఠి జరిగినది.

"ప్రజలు స్వాతంత్ర్య ఫలాల అనుభవించడానికి ఉవ్విళ్ళూరుతున్నారు. పంజాబ్, అస్సాంలలో రేకెత్తినభాషా విభేదాలు అలజడులు సంకుచితమైన ప్రజలలో కాన్పించే నిస్పృహకు నిదర్శనం" అని హోం మంత్రి అన్నారు.

శ్రీ పి. వి. నరసింహారావు ఎం. ఎల్. ఎ. పాకిస్తాన్ అవతరణ మతపాశిక శక్తులే కారణమైనాయని భారత ప్రజలు మతపాశిక రహిత విధానానికి అలవడటానికి ఇంకా కొంతకాలంపట్టవచ్చన్నారు. హైద్రాబాద్‌లో మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ తిరిగి తలెత్తడం దీనినే బలపరుస్తున్నదన్నారు. మత తత్వాన్ని నిరుత్సాహపరచి నిర్మూలించి వేయాలని సూచించారు. సాంఘిక సంక్షేమ మంత్రిణి శ్రీమతి మాసూమాబేగం పారిశ్రామిక ఆర్థిక పథకాలు బాగా అమలు జరిగిన అసంతృప్తితగ్గి మతశక్తుల ప్రాబల్యం నశించగలదన్నారు. హైద్రాబాద్ హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నంగా అభివృద్ధి పొందాలన్నారు.

ఆలం ఖుండ్‌మిరి మతకులవర్గ సంస్థలకు ఏ మేరకు స్వాతంత్ర్యాన్ని ఇవ్వాలో తిరిగి ఆలోచింపవలసి ఉన్నదని ప్రజాస్వామిక లౌకిక దేశంలో ఆర్థిక రాజకీయ సిద్ధాంతాలపైననే పార్టీలు ఏర్పడాలని సూచించారు.

పంజాబీ సూబా ఉద్యమం

అమృతసర్, జులై 18

పంజాబి సూబా ఉద్యమంలో నిన్న ఇక్కడ 750 అకాలీలు అరెస్టయినారు. వీరినికలుపుకొని ఈ జిల్లాలో అరెస్టయినవారిసంఖ్య 8122.

కాంగోఆర్థికమంత్రి రాజీనామా

లియోపాల్డువిల్లి, జులై 18

కాంగో రిపబ్లిక్ ఆర్థికవ్యవహారాల మంత్రి జె యావాలుముంబా మంత్రి వర్గంనుండి రాజీనామాఇచ్చారు.

ముగ్గురు ఉపాధ్యాయినుల ప్రపంచ పర్యటన

లండన్, జులై 18

షీలాకెన్నీ, జిల్ ప్రైస్: జెన్నీ అల్లర్టన్ అనే ముగ్గురు ఇంగ్లీషు ఉపాధ్యాయినులు ఆఫ్రికా, ఆసియా, ఆస్ట్రేలియా,అమెరికా, యూరప్‌లలో రెండు సంవత్సరాలు పర్యటించనున్నారు. భారతదేశంతో సహా 35 దేశాల జానపద గేయాలవంటివాటిని టేపురికార్డు చేసుకువస్తారు. వీరు ఒక వాన్‌లో పర్యటిస్తారు. బ్రిటనుగురించి చేసే ప్రసంగాలను వివరించేఫొటోలను స్లయిడులనూకూడా తీసుకు వెడుతారు.

మాస్కోలో క్యూబా ప్రధాని సోదరుడు

మాస్కో, జులై 18

క్యూబా ప్రధాని డాక్టర్ ఫిడెల్ కాస్ట్రో సోదరుడు క్యూబా రక్షణ మంత్రి మేజర్ రాల్ కాస్ట్రో ప్రేగ్ నుండి ఇక్కడికి వచ్చారు. ఈతనిరాకకారణాలు ఇంకా విశదం కాలేదు.

మహావీర్ నగరులో దేవిపూజ

తేది 19 జులై నుండి 21జులైవరకు మిహావీర్ నగర్, బేరూన్ దూద్ బావులిలో దేవిపూజ ఉత్సవము జరుగును. తేది 19 జులై రోజున సోషియల్ శాఖవారిచే 8గం. సాయంత్రం ఆరోగ్య చలన చిత్రప్రదర్శనము, 20 జులై 60 రోజున శ్రీ కృష్ణస్వామి నాయుడుగారిచే జీవరక్ష ప్రచారకథ, 21 జులై రోజున సాయంత్రము 5గం. లకు దేవిపూజయొక్క తొట్టెల ఊరేగింపు(ఏనుగుపైన శ్రీయుతులుయన్. రాంచంద్రారెడ్డి అధ్యక్షతన ఉందా బజార్, బేరూన్ దూద్ బావులినుండి మహావీర్ నగర్‌కు పోవును.) మహావీర్ నగర్‌లో సాయంత్రం 7 గంటలకు బహిరంగసభలో శ్రీయుతులు యం. నర్సింగరావు ప్రసంగిస్తారు.

ఇటలీవారి జోస్యంవల్ల జులై 14న బొగ్గు ఉత్పత్తి దెబ్బతిన్న పరిస్థితి

ఝారియా, జులై 18

జులై 14న ప్రపంచ ప్రళయంసంభవిస్తుందని ఇటలీ సాధువులు చెప్పిన మాటలనమ్మి ఇక్కడి బొగ్గుగనుల్లోని కార్మికులు ఆ రోజున గనుల్లో పలికి పోయి బొగ్గుతీయడానికి నిరాకరించి బొగ్గుఉత్పత్తిఆరోజుసాగకుండా చేశారు. గనుమేనేజర్లు ఎంత ప్రయత్నించినా వారు 14 వ తేదీ సాయంత్రం గనులలోకి ప్రవేశించలేదు. వారితో పాటు కుటుంబాల్ని కూడా తీసుకు పొమ్మని చెప్పినా వారు వినలేదు. ఒకరోజు జీతంపోయినా ఫర్వాలేదని వారు తెలిపారు.

ఆరుబయట ఆరాత్రంతా భజనకీర్తనలు పాడుతూ వారు గడిపారు.

అలా ఒక జట్టు ఒక కుండలో నీళ్ళుపోసి దానిలోకి ప్రళయశక్తిని ఆవాహన చేస్తూ భజనలు సాగిస్తుండగా ఆకుండ దొర్లి నీళ్ళు పోయాయి. అదే ప్రళయ సూచనగా భావించి వాళ్ళు ఎక్కడివారక్కడ చెట్టుకొకరుగా పుట్టకొకరుగా పారిపోయారు. కాని ఆరాత్రి అంతా ఏమీ జరుగకపోయేసరికి ఉదయం అంతా సంతోషంగా పాటలు పాడుకుంటూ తిరిగివచ్చారు!

నాల్గు నెలలుగాజీతాలు లేని టీచర్లు

చేవెళ్ళనుండి పాద్‌నగర్ బ్లాక్ కిందికి బదిలీఅయిన ఫలితం

హైద్రాబాదు, జులై 18

చేవెళ్ళనుండి మహబూబ్‌నగర్ జిల్లాలోని పాద్‌నగర్ సమితికి బదిలీ చేయబడిన 13 పాఠశాలలకు చెందిన టీచర్లకు గత ఏప్రిల్ నుండి జీతాలు రావడంలేదని హైద్రాబాదు జిల్లా పరిషత్ ప్రభుత్వ టీచర్ల యూనియన్ వారు విద్యాశాఖ డైరెక్టరుకు నివేదించుకున్నారు.

పాద్‌నగర్ సమితివారు ప్రతినెలా యీ బదిలీఅయిన పాఠశాలల టీచర్ల వేతనపట్టికల్ని తిప్పిపోడుతున్నారట చేవెళ్ళనుండి ఆచేతనాలబాపతుబడ్జెటు పాద్‌నగర్ సమితికి మార్చబడలేదని వారు చెబుతున్నారట.

ఫారెస్టు అప్రెంటిస్ ఉద్యోగాలు

అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

హైద్రాబాద్, జులై 18

ఫారెస్టు అప్రెంటిస్ ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టుకున్న అభ్యర్థులకు హైద్రాబాద్‌లో పబ్లిక్ సర్వీసు కమిషన్ కార్యాలయంలో జులై 21నుంచి 27 వ తేదీవరకు ఇంటర్వ్యూలు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషను యొక్క 3/60-61 వ నెంబరు ప్రకటనలో ఈఉద్యోగాలను ప్రకటించడమయినది, అర్హులయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూకు హాజరుకాగోరుతూ మెమొరాండాలు పోస్టులో పంపించబడినవి.

మురపాక బ్లాక్

మురపాక తొలిదశబ్లాకు ముఖ్య కార్యాలయ స్థానాన్ని ప్రస్తుతం ఉంటున్న మురపాక నుంచి శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంకు వెంటనే మార్చవలసిందిగా ప్రభుత్వంతాఖీదుఇచ్చింది

ఉప్పుడు, దంపుడుబియ్యం ఎగుమతి

800 టన్నుల ఉప్పుడు, దంపుడు బియ్యం ఎగుమతికోటా జిల్లాలవారీ పంపిణీకి సంబంధించి ఇటీవలజారీచేయబడిన ఉత్తర్వులు, తిరిగి ఉత్తర్వుచేయబడేవరకూ నిలిపి ఉంచబడినవి.

ఆదివాసి, హరిజన సంక్షేమ సంఘాలు

న్యూఢిల్లీ, జులై 18

హరిజన, ఆదివాసి సంక్షేమ కేంద్ర సలహా సంఘాలు న్యూఢిల్లీలో వరుసగా ఈనెల 29,30 తేదీలలో సమావేశమవుతాయి. దేశియాంగ మంత్రి శ్రీ గోవింద వల్లభపంత్ అధ్యక్షతవహిస్తారు.

హరిజనుల, ఆదివాసుల సంక్షేమ పథకాలు ఏ విధంగా నిర్వహించబడుతున్నాయి. వాటివలన ఆయావర్గాల వారికి ఎట్టి ప్రయోజనాలు కలుగుతున్నాయి అనే విషయాలను యీ సంఘాలు సమీక్షించి, ప్రభుత్వానికి తగు సలహాలనిస్తాయి.

ప్రధానమంత్రి జాతీయ సహాయనిధి

ఫిబ్రవరినుంచి జూన్ వరకూ వసూళ్ళు

న్యూఢిల్లీ, జులై 18

1960 ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలలలో స్వదేశ, విదేశాలనుంచి ప్రధానమంత్రి జాతీయ సహాయనిధికి రు. 200254.64 లు విరాళాలుగా వచ్చాయి.

వాటిలో ముఖ్యంగా చెప్పుకోదగిన వియివి:- మొంబాసా సూరజ్ జిల్లా సంఘం రు. 14,000. నైగీరియాలో భారత వ్యాపారులు (ఘనాలోని భారత హైకమీషనరుద్వారా) రు. 10 000 భారతదేశంలోని న్యూజిలాండు తాత్కాలిక హైకమీషనరు శ్రీ ఆర్. ఎల్. జె. ఛాలిస్-రు. 6,200.

కలకత్తాలోని శ్రీ కృష్ణార్పణ ధర్మసంస్థ రు. 70,151లూ, శ్రీమన్ పూర్ సింగ్ ఛాదూ (షర్ముఖ్ జిల్లా పరిషత్, శ్రీగంగానగర్) రు 41,000 లూ, రాజస్థాన్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సంఘం, జయపూరు, రు. 7,850-40 లూ యీనిధికి విరాళాలు పంపాయి.

ఆంధ్రప్రదేశునుంచి వచ్చిన విరాళాలలో కొన్ని ఇవి:- శ్రీ మాదిరెడ్డి రంగనాథరావు రు 10, శ్రీ పి. వెంకట నరసయ్య శెట్టి పెదరాజుపాలెం నెల్లూరుజిల్లా రు 116. శ్రీ పాపాక నాగార్జున్, తాలకొండపల్లి, హైద్రాబాదు జిల్లా రు, 5. మెథడిస్టు బాలల బహుళార్థక సాధక ఉన్నత పాఠశాల విద్యార్థులు, హైద్రాబాదు రు. 100, ...

కంచుయుగపు శిలా చిత్రాలు

మాస్కో, జులై 18

అజర్ బైజాన్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన ఒక సంశోధకదళము బాకూకు 80కిలోమీటర్ల దూరములో కొబిస్తాన్ జిల్లాలో కంచు యుగానికి చెందిన నూటయాభై కొత్త శిలా చిత్రాలను కనుగొన్నది.

కొబిస్తాన్‌లో యిదివరకే ఇలాంటి చిత్రాలు 2,500 కనుగొనబడ్డాయి.

ఇక్కడ కనుగొనబడ్డ వస్తువులు క్రీస్తుకుపూర్వం 1,500-2,000సంవత్సరాలనాటి విషయాలను గురించి తెలియ జేస్తున్నాయని సంశోధక దళ నాయకుడు ఇసాక్ ఎమ్. జాఫర్-జాదే టాస్ విలేఖరికి తెలియజేశాడు.

ఈశిలా చిత్రాలు కంచుయుగానికి చెందినవని చరిత్రకారులు అభిప్రాయపడుతున్నారు. అడవి గురాల్లు-ఇలాంటివిశిలలపైన చిత్రింపబడ్డాయి.

అంతర్జాతీయ నాటకోత్సవం

భారతకళాకారులకు రెండు బహుమతులు

న్యూఢిల్లీ, జులై 18

ఇటీవల పారిస్‌లో జరిగిన అంతర్జాతీయ నాటకోత్సవంలో భారత కళాకారులకు రెండు బహుమతులు యివ్వబడ్డాయి.

ఉత్తమ అలంకరణకు బొంబాయికి చెందిన నర్తకబృందానికి బహుమతి యివ్వబడింది. పంచతంత్ర ప్రదర్శనాలను ప్రత్యేకంగా ప్రశంసించడం జరిగింది.

శ్రీమతి ఇంద్రాణి రెహమాన్ బృందానికి చెందిన శ్రీ నరసింహారావుకు ఉత్తమనర్తకుడుగా డిప్లొమా ఇచ్చారు

పోలీసులపై కాల్పులు జరిపి పరారీ అయిన నేరస్థుడు

ఘూళ్ పేటలో సంఘటన

హైద్రాబాదు, జులై 18

అనేక హత్యలు, ఇతర నేరాల సందర్భముగా పోలీసువారు అరెస్టు చేయడానికి వెతుకుతున్న సయ్యద్ బిన్ అలీ అనే ప్రముఖ నేరస్తుడు గతరాత్రి తనవద్ద ఉన్న లైసెన్స్‌లేని రివాల్వరుతో, తనవెంటపడిన పోలీసు జట్టుమీదనే కాల్పులు సాగించి పారిపోగలిగాడు.

ఈ సంఘటన గతరాత్రి ఘూళ్ పేట ప్రాంతములో జరిగింది.

కేంద్ర క్రయిమ్స్‌శాఖ పోలీసుజట్టు ఒకటి గతరాత్రి జీపులో ఘూళ్ పేట సమీపాన సయ్యద్ బిన్ అలీ మరొక వ్యక్తి సైకిల్ మీద పోతుండగా వెంటపడింది. సైకిల్ జీపుకు ఢీకొని వారిరువురు క్రింద పడ్డారు. పోలీసులు దగ్గరకు వచ్చేలోగానే లేచి వారిపై కాల్పులు జరుపుకుంటూ చీకటిలో సందుల్లోపడి మాయమయ్యారు.

పోలీసు లెవరూ గాయపడలేదు. బహుశా రెండవ వ్యక్తి గాయపడి ఉండవచ్చు ననుకుంటున్నారు. ఇంకా వారి అరెస్టుకు ప్రయత్నిస్తున్నారు.

సయ్యద్ బిన్ అలీని పట్టి ఇచ్చిన వారికి మంచి బహుమానము యిస్తామనికూడా పోలీసులు నేడు ప్రకటించారు.

ఏప్రిల్ 1 కి ముందున్న రైల్వే సమయాలు

తిరిగి ప్రారంభించాలనీ, రాష్ట్రానికి ప్రత్యేక రైల్వే జోన్ ఉండాలనీ అభ్యర్థన

కాకినాడ, జులై 18

తూర్పుగోదావరిజిల్లా రైల్వే ప్రయాణికుల, రైల్వేరవాణాల సంఘ కార్యనిర్వాహక సభ్య సమావేశం, పార్లమెంట్ సభ్యుడు డా॥ డి. యస్. రాజు అధ్యక్షతను, కాకినాడ థియసాఫికల్ సొసైటీ"గౌతమలాడ్జి" బిల్డింగులో జరిగింది.

జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ తోట రామస్వామి, శాసనసభ్యుడు శ్రీ రాజావత్సవాయ వెంకటకృష్ణమ రాజు బహద్దుర్, శ్రీ తోపల్లి కృష్ణబ్రహ్మశాస్త్రి, శ్రీమతి అప్పిపల్లి వివేకానందదేవి, శ్రీమతి సుశీలాబాయి సదాశివరావు, డా॥ వి యస్. రాజు, శ్రీ సి. వివేకానందమూర్తి సంఘ కార్యనిర్వాహక వర్గమునందలి కొత్త సభ్యులుగ కోఆప్టుచేయబడిరి. ఈసంఘ గౌరవాధ్యక్షులైన శ్రీ పి.వి.జి. రాజు,ఆంధ్రప్రదేశ్ మంత్రిగా నియమితులైనకారణంవల్ల, తనఅధ్యక్షపదవికి రాజీనామాచేయగా, ఆమోదించి శ్రీరాజు తమహాయాంలో చేసిన అమూల్యమైన సేవాకృషిని ప్రశంసిస్తూ యీ సంఘసభ్యులు తమహృదయపూర్వక కృతజ్ఞతను ప్రకటించిరి.

ఈ సంఘ కేంద్రకార్యాలయం ఉపయోగార్థమై, గొల్లపోశిలులోని తమవిశాలమైన మేడభవంతిని శాశ్వత ముగదఖలుపరచి, భవనమునకు కావలసిన ఎలక్ట్రిసిటీవగైరా సదుపాయములనిమిత్తమై మూడువేల రూపాయల నగదుకూడ విరాళముగా నొసంగిన శ్రీ శేఖ్ పూల్ చంద్ పేరాజీకి,యీసంఘసభ్యులు తమకృతజ్ఞతను ప్రకటించిరి.

తెలుగుప్రజానీకం, రైలుప్రయాణంలోఅనుభవించుచున్న యిబ్బందులు పూర్తిగా తొలగడానికి, ఆంధ్రప్రదేశమునకు ప్రత్యేకించి ఒక రైల్వేజోన్ తప్పనిసరిగా ఏర్పాటుచేయవలెనని యీసంఘము భావించుచున్నది

ప్రస్తుతం అమలులోనున్న రైల్వే టయిమ్‌టేబిల్ ప్రయాణీకులకు చాలయిబ్బందిగావున్నందున, 1959 అక్టోబరునుండి 1960 ఏప్రిల్ వరకు జరిగిన టయిమ్‌టేబిల్ ప్రకారమే యిప్పుడు కూడ రైళ్ళరాకపోకలుండుట సముచితమని. రాత్రివేళలోవాల్తేరునుంచి విజయవాడకు, విజయవాడనుంచి వాల్తేరుకు పోవుప్రయాణీకుల సౌకర్యార్థం, తప్పక ఒకప్యాసింజరు ట్రయిన్ నడుపవలెనని. ప్రస్తుతం ఉన్న పార్శిల్ బండి పొత్తిగా నిరాధారమైనదని రైల్వేఅధికారులకు యీసంఘమువారు విజ్ఞప్తిచేయుచున్నారు.

టిక్కట్లు లేకుండ ప్రయాణంచేసే వారిని గర్హిస్తూ యిట్టి దురభ్యాసమువలన ప్రభుత్వమునకు, ప్రజలకు చాల నష్టము కలుగుచున్నది గావున దీనిని అరికట్టవలసియున్నదనిన్నీ, నివారించుటకు ప్రజలు తోడ్పడవలసి యున్నదని యీసంఘం కోరుచున్నది.

.....

యార్లగడ్డ రామనాథ బాబు అకాలమృతి

శ్రీ అక్కలకోటయ్య సంతాపం

హైద్రాబాద్, జులై 18

"ఉదార గుణసంపన్నులు. వితరణశీలురు అయిన శ్రీ యార్లగడ్డ రామనాథబాబు అకాలమరణానికి సంతాపాన్ని తెలియచేస్తూ చీరాల మండల కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అక్కలకోటయ్య యిలా తెలియదేస్తున్నారు: శ్రీ రామనాథబాబు ఓడవ్యాపారములోప్రసిద్ధిగన్న గొప్పభూస్వామి కుటుంబీకుడు వారు ఎన్నో ప్రజాహిత కార్యములలో పాల్గొని ప్రతి ధర్మ కార్యానికి, ధర్మసంస్థకు ఉదారంగా ధర్మమొసంగేవారు, ఖాదీ కమీషనువారి మఠవిద్యాలయము, యింజనీరింగు కాలేజి వారిపుదారతతోనే స్థాపించబడగలవని ఆసించాము. ఓడలేవు పునరుద్ధరణకు వారు పట్టుగొమ్మ. యిలాంటివారిఅకాలమరణం యావదాంధ్రానికి నిశేషించి గుంటూరు మండలానికి తీరనిలోటు వారి పుదారాశయాలు వారి కుటుంబీకులైనా కార్యరూపమునకు తీసుకొని రాగలరని ఆసిస్తూ వారి కుటుంబానికి మరొకమారు సానుభూతిని తెలియపరుస్తున్నాను."

గుండెపోటుకు డాక్టరు మృతి

హైద్రాబాద్, జులై 18

లింగంపల్లి ఫీవర్ ఆసుపత్రి ఆర్. ఎం. ఓ. డా॥ టి. ఏ. మల్లయ్య నేటి మధ్యాహ్నం అకస్మాత్తుగా గుండెపోటువలన మరణించారు.

ఆయనచనిపోవడానికి రెండుగంటల పూర్వంవరకూ ఆసుపత్రిలో రోగుల్ని చూస్తూనే ఉన్నారు. ఆయనవయస్సు 43 సంవత్సరాలు.

14 వ సంయుక్త వారము
ఫిల్మాలయాస్ & ఎస్. ముఖర్జీ వారి

లా ఇన్ సిమ్లా

తా: జాయ్‌ముఖర్జీ, సాధన, అజ్రా, కిషోర్ సాహు, శోభన్‌సమర్థ్.

దర్శకత్వం:
ఆర్. కె. సయ్యర్.

ప్యాలెస్- హైద్రాబాదు.
నేడు 3ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
హెచ్చుతరగతులకు అడ్వాన